దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 310 | ది. 21-2-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 310 | Date : 21-2-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |

## ఆ రోజు త్వరలోనే వస్తుంది
## ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..
## హైదరాబాద్ అనువైన ప్రదేశం: ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

## ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.గీత దాటితే కటకటాలే...హోం మంత్రి అనిత.

**అమరావతి, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా



ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు.

## శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారు
### -మంత్రి లోకేశ్



**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమా నించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాల ంటే అస్సలు లెక్కలేదని ఆయన మండిప డ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిం దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరో పణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవా రం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటా లను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు.

### ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్
## టోర్నమెంట్‌లో పాల్గొన్న హోం మంత్రి అనిత





**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీ ఎస్పీలో రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐజీపీ స్పోర్ట్స్ కే.వి. మోహన్ రావు, డీఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కేకేఎన్ అనుబు రాజన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పోలీసు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. సుమారు ఆరు రాష్ట్రాల నుంచి మొత్తం 10 జట్లు పోటీ పడుతున్నాయి.ప్రారంభ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం టి20 టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచులు ఐదు రోజుల పాటు మూలపాడు గ్రౌండ్లో జరగనున్నాయి. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, పోలీసులు అనునిత్యం ప్రజా భద్రత కోసం 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు పోలీసుల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, శారీరక-మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ముఖ్యం గాని గెలుపు మాత్రమే లక్ష్యం కాదని ఆమె స్పష్టం చేశారు. అమరావతి ప్రజల రాజధాని అని, దానిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనితను పోలీసులు ఘనంగా సత్కరించారు.

### గ్రామ పంచాయతీ కార్యాలయం, అంబాపురం
### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.నిల్ /2026** **తేది : 21-02-2026**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతీలో నందు ది.01.04.2026 నుంచి ది.31.03.2027 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ పనులు ఏజెన్సీ పద్ధతిపై నిర్వహించుటకు గాను ది. 02-03-2026 ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరాలు గ్రామ పంచాయితీ కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1) | కాంట్రాక్టు లేబరు ప్రజారోగ్య పనులు నిర్వహించుటకు | 23 | | |
| 2) | కాంట్రాక్టు లేబర్ ట్యాంకు వాచర్ పనులు నిర్వహించుటకు | 02 | | |
| 3) | కాంట్రాక్టు 7 లేబర్ పనులు నిర్వహించుటకు | 02 | ది. 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.15,000/- |
| 4) | కాంట్రాక్టు లేబరు డ్రైవర్ ట్రాక్టర్ మరియు ఆటో నడుపుట | 03 | | |
| 5) | గ్రామ పంచాయతీకి కావల్సిన ఈక్రింది తెలిపిన వస్తు సామాగ్రి 1. మంచినీటి సరఫరా సామాగ్రి 2. స్టేషనరీ. 3.వీధి దీపములు, విడి భాగములు, 4. ప్రజారోగ్యం | | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5,000/- |

నోట్ :-
కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గత అనుభవం, కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధులను బట్టి పేమెంట్లు చెల్లించబడును.

సం/-శ్రీ గండికోట సీతయ్య
సర్పంచ్
అంబాపురం, గ్రామ పంచాయితీ

సం/- దేవరపల్లి శ్రీనివాసరావు
కార్యదర్శి
అంబాపురం, గ్రామ పంచాయితీ

### గ్రామ పంచాయితీ కార్యాలయం - సాయిపురం
### ఉయ్యూరు మండలం
### టెండరు ప్రకటన

**రె.క.నెం.02/2026** **తేదీ : 20.02.2026**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, సాయిపురం గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా పనులు చేయుటకు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.20-03-2026వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరాలు గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళ్ళల్లో తెలుసుకోనవచ్చును.

| వ.నెం | పని వివరము | చెల్లించాల్సిన డిపాజిట్ |
|---|---|---|
| 1) | సాయిపురం గ్రామపంచాయితీ రక్షిత మంచినీటి పథకం మోటార్లు ఆపరేటర్ ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |
| 2) | సాయిపురం గ్రామపంచాయితీ ఏరియాలో వీది లైట్లు రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |
| 3) | సాయిపురం గ్రామపంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు చేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |

**నోట్:**
1) సదరు టెండరు విషయంలో గతం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వెతనములు చెల్లించబడును.

సం/- భీమిశెట్టి అజయ్‌కుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ - సాయిపురం

### గ్రామ పంచాయితీ కార్యాలయం - ముదునూరు
### ఉయ్యూరు మండలం
### టెండరు ప్రకటన

**రె.క.నెం.02/2026** **తేదీ : 20.02.2026**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ముదునూరు గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా పనులు చేయుటకు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.07-03-2026వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరాలు గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళ్ళల్లో తెలుసుకోనవచ్చును.

| వ.నెం | పని వివరము | చెల్లించాల్సిన డిపాజిట్ |
|---|---|---|
| 1) | ముదునూరు గ్రామపంచాయితీ రక్షిత మంచినీటి పథకం మోటార్లు ఆపరేటర్ ముగ్గురు వ్యక్తుల సేవలు (3) | రూ. 500/- |
| 2) | ముదునూరు గ్రామపంచాయితీ ఏరియాలో వీది లైట్లు రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తుల సేవలు (1) | రూ. 500/- |
| 3) | ముదునూరు గ్రామపంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు చేయుటకు ముగ్గురు వ్యక్తుల సేవలు (3) | రూ. 500/- |

**నోట్:**
1) సదరు టెండరు విషయంలో గతం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వెతనములు చెల్లించబడును.

సం/- బి.మురళి
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ - ముదునూరు

### మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) : విజయవాడ

ఎఫ్.డి.పి.నెం.3/2025 ఇన్ ఓ.యస్.నెం.236/2021

బిట్వీన్ :
గుళ్ళపల్లి ఉషారాణి మరియు ఇతరులు -----పిటీషనర్లు
మరియు
యలమంచిలి వెంకటేశ్వరరావు మరియు ఇతరులు
-----రెస్పాండెంట్స్

**నోటీస్ టు : రెస్పాండెంట్ నెం.4**
చల్లగుళ్ళ వీరవెంకట సత్యనారాయణ తండ్రి గోపాల కృష్ణయ్య
నివాసము : డోర్ నెం.3-45, మెయిన్‌రోడ్డు, పోలవరం-521214, చాట్రాయి మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు ఎఫ్.డి.పి.పిటిషను యందు మీరు 4వ రెస్పాండెంట్ అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టరు పోస్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున రెస్పాండెంట్ నెం.4 హాజరు నిమిత్తం ది.02-03-2026వ తేదీన ఉదయం గం॥ 10.30లకు వాయిదా అయివున్నది. మీరు ఆ తేదిన పై కోర్టునందు మీరు స్వయంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు. లేని యెడల మిమ్ములను పరోక్షముగా పై పిటిషన్ నందు శ్రీ కోర్టువారిచే తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 02-03-2026**
సమయం : ఉదయం గం॥ 10.30లకు
7వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ
**// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల అనుసరించి//**

ఇట్లు
**పి.దుర్గామహేంద్ర, కె.శశికళ**
**అడ్వకేట్స్, విజయవాడ. సెల్ నెం.7989728341**

# రహదారి పనులకు శంకుస్థాపన



**విస్సన్నపేట,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తున్నట్లు డి ఈ లక్ష్మణరావు తెలిపారు. 4. 25 మీటర్ల వెడల్పు రహదారి ఎన్టీఆర్ కాలనీ ప్రారంభం నుండి సిద్ధార్థ ఇంటర్ కళాశాల గేట్ ఏరియా వరకు నిర్మించే పనులకు శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహనరావు తొలి టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ డైరెక్టర్ ఎం సత్యనారాయణ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు గురుకుల ప్రసాద్ సంబారు నాగలక్ష్మి, గరిమెళ్ళ లోకేశ్వరరావు, సుధాకర్ వేమన ఎం ప్రసాద్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. వికాస్ బిఈడి క్యాంపస్ టీచర్స్ కాలనీ రహదారికి 7.30 లక్షలు, బి జె ఆర్ నగర్ రహదారులకు 7.70 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఈ సందర్భంగా పార్టీ పెద్దలు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంగారు కలల సాకారానికి కేరాఫ్ అడ్రస్ ఆర్చ్ డ్ ఇంటర్నేషనల్ స్కూల్






**విస్సన్నపేట,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** నేటి సమాజంలో తమ సంతానం ఉన్నత స్థాయికి ఎదగాలని నవమాసాలు మోసి పెంచి విద్యాబుద్ధులు అందించే సమయంలో తల్లితండ్రులు కన్న కలలకు వారధి నూజివీడు ఆర్చ్ డ్ ఇంటర్నేషనల్ స్కూల్ అని నిర్వాహకులు తెలియజేస్తున్నారు. సీబీఎస్ఈ సిలబస్ తో 20 26- 2027 విద్యా సంవత్సరానికి లిమిటెడ్ సీట్లు నర్సరీ నుండి తొమ్మిది గ్రేడ్ వరకు ఉన్నాయని చిన్నారుల బంగారు భవిష్యత్తు కొరకు త్వరపడవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. భారతీయ సంప్రదాయాలకు అద్దం పడుతూ యోగ,నృత్యం, బాస్కెట్ బాల్, పికిల్ బాల్ వాలీబాల్ క్రికెట్ స్కేటింగ్ సిమ్మింగ్ వీటితోపాటు విజ్ఞాన భాండాగారాన్ని అందుకునేందుకు వైఫై కంపాస్ లో అందుబాటులో ఉంటుందని రోబోటిక్ ల్యాబ్ చిన్నారులకు ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఆటస్థలం, అత్యాధునిక సౌకర్యాలతో ఆడిటోరియం తదితరాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థి ఆర్చ్ డ్ ఇంటర్నేషనల్ స్కూల్ నూజివీడు నందు విస్సన్నపేట మండల పరిసర ప్రాంతావాసుల కలల సహకారానికి డ్రైవింగ్ లో అనుభవం కలిగిన డ్రైవర్లచే ఏసీ కోచ్ సర్వీస్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కేం బిడ్జి, నెక్స్ట్ ఎడ్యుకేషన్, స్పీడ్ ల్యాబ్స్, స్కిం రోబో వంటి సంస్థల భాగస్వామ్యంతో పాఠ్య ప్రణాళిక విద్యార్థుల అభ్యసించవలసిన కోర్సులు పాఠ్యాంశాలు బోధనాశ విధానము మరియు అంచనా వేసే పద్ధతులు సమగ్ర రూపకల్పన తదితరాలను వారి అభ్యాసానికి మార్గదర్శకంగా అందిస్తున్నామని విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు పునాది మీ మా మనందరి ఆర్చ్ డ్ ఇంటర్నేషనల్ స్కూల్ అడ్మిషన్లు కొరకు సంప్రదించాలని ఆసక్తి ఉన్నవారు 999222 63 96 నంబర్ ను సంప్రదించవలసిందిగా వారు మీడియా సమావేశంలో తెలియజేశారు.

# బాల్యవివాహాలకు వ్యతిరేకంగా వురివి లో అవగాహనా సదస్సు



**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్రాన్ని బాల్యవివాహాల రహితంగా ఎందుకు ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఐసిడిఎస్ చెన్నూరు సెక్టార్ సూపర్వైజర్ కల్పవల్లి అన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని తీసుకున్న నేపథ్యంలో శుక్రవారం నాడు పెడన మండలం వురివి గ్రామంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పవల్లి అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు చదువు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. బాల్యవివాహాలు అనాగరిక చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి నాగరత్నం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి టాలెంట్ టెస్ట్ లో కొమ్మారెడ్డి విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్....



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్ రాజమండ్రి వారు డిసెంబర్ 2025 లో గోదావరి తెలుగు టాలెంట్ టెస్ట్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ నందు కొమ్మారెడ్డి విద్యార్థిని సామా షణ్ముఖ ప్రియ ( 5 వ తరగతి) రాష్ట్ర స్థాయి లో 1 వ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించడం జరిగింది. ఈ విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటి ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# కోరమాండల్ ఆసుపత్రి సేవలు ప్రశంశనీయం : జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కోరమాండల్ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు ప్రశంశనీయమని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. కోరమాండల్ ఫ్యాక్టరీ,ఆసుపత్రిని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ మాన్యుఫాక్చరింగ్ హెడ్ ఎం. జ్ఞానసుందరం ,యూనిట్ హెడ్ కె.జగన్నాథన్ లు ఎస్పీకి సాదర స్వాగతం పలికారు. తొలుత ఫ్యాక్టరీ ప్రాంగణంలోని బర్డ్స్ ప్యారడైజ్ ను సందర్శించి బైనాక్యులర్ ద్వారా పక్షులను వీక్షించి అక్కడి పర్యావరణ పరిరక్షణను కొనియాడారు.ఈ సందర్భంగా జ్ఞానసుందరం ఎస్పీకి ప్రత్యేక 'బర్డ్స్ ఆల్బమ్'ను బహూకరించారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, సమాజం పట్ల కోరమాండల్ సంస్థ చూపుతున్న సామాజిక బాధ్యతను ప్రశంసించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో సంస్థ చురుగ్గా పాల్గొనడం, పోలీసు శాఖకు బ్రీత్ అనలైజర్లు, సీసీ కెమెరాలు, పెట్రోలింగ్ వాహనాన్ని వితరణ చేయడం వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు.అనంతరం, రోడ్డు భద్రతా పోటీల్లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. యాజమాన్యం ఎస్పీ వృత్తిపరమైన ప్రస్థానాన్ని ఒక వీడియో (ఎవి) రూపంలో ప్రదర్శించి గౌరవించింది.

**ట్రాఫిక్ నిబంధనలపై ఎస్పీ ఆసక్తికర వ్యాఖ్యలు:** జుట్టు పాడవుతుందని హెల్మెట్ ధరించకపోవడం ప్రాణాలకే ప్రమాదం. హెయిర్ ప్లాంటేషన్ చేసుకోవచ్చు కానీ, హెడ్ ప్లాంటేషన్ చేసుకోలేం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. బైక్ నడిపేవారే కాకుండా వెనుక కూర్చునే వారు (పిలియన్ రైడర్) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అనంతరం ఎస్పీ కోరమాండల్ ఆసుపత్రిని సందర్శించారు.60 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలోని ఐసీయూ, ఎన్ఐసీయూ,లేబర్ రూమ్, ఫిజియోథెరపీ అత్యాధునిక లాబొరేటరీలను క్షుణ్ణంగా పరిశీలించి, అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో మాన్యుఫాక్చరింగ్ హెడ్ ఎం.జ్ఞానసుందరం, యూనిట్ హెడ్ కె. జగన్నాథన్,హాస్పిటల్ సీఎంవో డాక్టర్ డి.ప్రమోద్ కుమార్,హెచ్ఆర్ హెడ్ పి. పద్మనాభం, సిఎస్ వో జి.సాయి కృష్ణ,సీఎస్సార్ ఏజిఎం వంశీ కృష్ణ,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్.సురేష్ బాబు, కోరమాండల్ పిఆర్వో వి రవికుమార్,ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, సర్పవరం ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు, ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డి. రామారావు,ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సహకార సంఘాల ఉద్యోగుల నిరాహార దీక్షలు

- జి.కొండూరు గుడి సెంటర్ లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేసిన సహకార సిబ్బంది





**జి.కొండూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ది.వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 5వ రోజు శుక్రవారం ఉద్యోగులు తమ డిమాండ్లు పరిష్కరించాలని జి.కొండూరు మండల కేంద్రంలోని గుడి సెంటర్ లో సహకార సంఘాల ఉద్యోగులు మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. ప్రభుత్వంపై ఎటువంటి భారం పడని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగు లు గొంతెత్తి చాటారు.ఈ కార్యక్రమంలో జి.కొండూరు,మైలవరం, ఇబ్రహీంపట్నం మండలాల ఆర్గనైజర్స్ సి హెచ్.కిషోర్ బాబు, ఎం.సాంబశివరావు, కె.సతీష్, మైలవరం నియోజకవర్గ పరిధిలో 24 సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇ -ప్రొక్యూర్మెంట్ టెండర్- కం - బహిరంగ వేలం

- పలు రకాల పాటల ద్వారా లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వారికి 2కోట్ల 70లక్షలు ఆదాయం



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ బేడా మండపం లో శుక్రవారం నిర్వహించిన ఇ - ప్రొక్యూర్మెంట్ టెండర్ - కం - బహిరంగ వేలం ప్రకారం దేవదాయ శాఖ, ధర్మదాయ శాఖ నియమించ బడ్డ అధికారులు ఉత్స వ కమిటీ సభ్యులు సమక్షంలో నిర్వహించారు.దేవాలయ ప్రాంగాణం లో భక్తులు చే సమర్పించబడు "తల నీలాలు" పోగు చేసుకోనే లై సెన్సు హక్కు ఒక సంవత్సరకాలంకు 2 కోట్ల 7 లక్షల 72 వేల729 /- రూపాయలు స్టిల్ టెడర్ ద్వారా హెచ్చు పాటదారునిగా శ్రీనివాస హెయిర్ ఇండ్రస్టీ ప్రవేట్ నిమిటెట్.. ఏలూరు వారు నిలిచారు.కొబ్బరి చిప్పలు పోగు చేసుకోనే లై సెన్సు హక్కు కు స్టిల్ టెండర్ ద్వారా ఒక సంవత్సర కాలం కు 52 లక్షల 33 వేల 333/ రూపాయలకు హెచ్చు పాట దారునిగా శ్రీ రెడ్డి మణి కంఠ, తూర్పు గోదావరి జిల్లా వారు నిలిచారు..జీంట్ విల్ - కొలంబస్ - మరియు పాస్టు ఫుడ్ సెంటర్ నిర్వహించు కొను లై సెన్సు హక్కు ( 1-3-2026 నుండి 15-32026 వరకు )11 లక్షలు ఆర్. పణి కుమార్ కు, ఉయ కృష్ణ జిల్లా వారు లై సెన్సు హక్కు పొందారని డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ.బి. మహె శ్వర రెడ్డి తెలిపారు.. మొత్తం 2 కోట్ల 70 లక్షల ఆదాయం అమ్మ వారికి వచ్చి నట్లు తెలిపారు, గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము 92 లక్షల 34 వేలు పెరిగింది అన్ని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ జంగం శ్రీనివాసరరావు, ఉత్సవ కమిటీ చై ర్మన్ చుంచు రమేష్ బాబు, సూపర్ డెంట్ రాజు, ఇన్స్పె క్టర్ జంగం ప్రసాద్, మేడా రాము, నవీన్. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

# భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు..

- లడ్డు కల్తీ విషయాన్నీ పదే పదే ప్రస్తావిస్తూ హైందవ ధర్మాన్ని చులకన చేయకండి
- ఉమ్మడి రాష్ట్ర మాజీ హోం శాఖ మాత్యులు వసంత నాగేశ్వరావు



**నందిగామ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రాజకీయ పార్టీల నాయకులు తమ పంతాలు పట్టింపులు కోసం కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పేరును ప్రస్తావించడం తగదని సీనియర్ నాయకులు మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల పరిధిలోని ఐతవరం గ్రామంలో గల ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ గత కోంత కాలంగా రాష్ట్రం లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తిరుమలలో వేంచేసి ఉన్న ప్రత్యక్ష దైవమైన దేవదేవుడి లడ్డు ప్రసాదం లో జరిగిన కల్తీ గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్న నేపథ్యంలో మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు స్పందించారు.రాజకీయ పార్టీల నాయకుల తమ పంతాలు పట్టింపులకు పోయి ప్రతి నిత్యం కల్తీ లడ్డు గురించి మాట్లాడటం తగదని, అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రతి నిత్యం ఇదే అంశాన్ని ప్రస్తావనకు తెస్తూ హైందవ దర్మాన్ని బజారు కీడ్చటం పట్ల అయన అవేదన వ్యక్త పరిచారు. ప్రపంచంలోనే అతిపెద్ద హైందవ దేవాలయంగా మన తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందగా కోట్లాది మంది స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రతి రోజు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతున్నారన్నారు.తప్పు చేసిన వారిని వెంకటేశ్వర స్వామి వారు శిక్షించడం మనందరం అనేక సందర్భాల్లో ప్రత్యక్షంగా చూశామన్నారు.రాజకీయ పార్టీలు కల్తీ లడ్డు విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీయవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుమల వెంకన్న తో పెట్టకున్న వారికి గతంలో ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని నాయకులు సంయమనం పాటించి హైందవ దర్మాన్ని పాటించి భక్తుల మనోభావాలను కాపాడాలని సూచించారు.

# మహా శివ రాత్రి సందర్భంగా 30 వేల మంది భక్తులకు అన్న సమారాధన

- శ్రీ కాటమరాజు జయంతోత్సవం లో పాల్గొన్న శ్రీశైలం యాదవ సత్రం ముఖ్య బాధ్యులు

పి.ఎల్.పి.యాదవ్,కాటమరాజు దేవస్థాన కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ తదితర ప్రముఖులు



**నంద్యాల,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** శుక్రవారం నంద్యాల పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరంలో జరిగినటువంటి శ్రీ కాటమరాజు జయంతి ఉత్సవాలలో వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ పాల్గొన్నారు. జాతీయ కాటమరాజు సేవా సమితి అధ్యక్షులు చింతల మోహన్ రావు యాదవ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో నంద్యాల యాదవ సంఘానికి చెందినటువంటి కాటంరాజు స్వామి భక్తులు పాల్గొన్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక ఒడిస్సా తెలంగాణ ప్రాంతాలతో పాటు కాటంరాజు గంగమ్మ దేవతల ఆనవాళ్లు ఉన్నటువంటి వివిధ రాష్ట్రాలలో ఆలయాల యొక్క స్థితిగతుల గురించి తమ జాతీయ కాటమరాజు సేవా సంస్థ పనిచేస్తున్నదని అందులో భాగంగా వివిధ ప్రాంతాలు సంచరిస్తూ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 40 ప్రాంతాలలో కాటంరాజు గంగమ్మ దేవతల యొక్క శిథిలావస్థలో ఉన్నటువంటి ఆలయాలను కొన్ని పూజలు జరుగుతున్నటువంటి ఆలయాలను గుర్తించినట్టు మోహన్ రావు తెలియజేశారు. ఇటీవల ముగిసినటువంటి శ్రీశైలం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భగవాన్ శ్రీకృష్ణ యాదవ నిత్యా అన్నదాన సత్రంలో జరిగినటువంటి వివిధ సేవా కార్యక్రమాలతో పాటు తమ వంతు కర్తవ్యం గా శ్రీశైలం మహా క్షేత్రానికి విచ్చేసినటువంటి భక్తులకు యాదవులకు సుమారు 30 వేల మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు శివరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలియజేశారు. నేటి ఈ కార్యక్రమానికి తమ్ముడు ఆహ్వానించి కాటంరాజు దేవస్థానం యొక్క కమిటీని సంప్రదించి వివిధ అంశాలపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు జాతీయ కాటమరాజు సేవా సమితికి తమ వంతుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆల కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజేశారు. అనంతరం నంద్యాల జిల్లా కేంద్రంలోని యాదవ సోదరులు ఏకమై శివరాత్రి పండుగ సందర్భంగా బ్రహ్మాండమైన ఏర్పాట్లను చేసి అన్నదానాన్ని నిర్వహించిన పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ను గుమ్మా గంగరాజు యాదవును ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ ను అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ ను మెట్ల చెంచయ్య యాదవ్ గార్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమము సేవలకు స్ఫూర్తిగా నిలిచిన వారికి సన్మానించడం గా భావిస్తున్నామని శ్రీశైలం యాదవ సత్రంలో చేసే సేవా కార్యక్రమాలకు తాము సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా సత్ర అభివృద్ధికి పాటుపడాలని వచ్చినటువంటి వ్యక్తులు సన్మాన గ్రహీతలకు తెలియజేశారు. నేటి ఈ కార్యక్రమంలో శ్రీశైలం శివరాత్రి కమిటీ సభ్యులు నంద్యాల కాంట్రాక్టర్ శ్రీనివాసరావు యాదవ్ గోపాల్ యాదవ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ గారు నాలి శేకర్ యాదవ్ మహేష్ యాదవ్ శేఖర్ యాదవ్ టీచర్ వెంకటేశుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బకింగ్ హోమ్ కాలువ అభివృద్ధి పరచాలి

-శాసన సభలో ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కాకినాడ నుండి రాజమండ్రి గోదావరి మీదుగా తమిళనాడు పుదుచ్చేరి వరకు విస్తరించి ఉన్న బకింగ్ హోమ్ కాలువ అభివృద్ధిచేసి టూరిజం, రవాణా రంగానికి విని యోగించుకొనేలా చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు శుక్రవారం శాసన సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు విస్తరించి ఉన్న బకింగ్ హోమ్ కాల్వను రవాణా రంగానికి వినియోగించుకొనే వారన్నారు.బకింగ్ హోమ్ కెనాల్ అభివృద్ధికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో అభివృద్ధి పరిచి టూరిజం, రవాణా రంగానికి ఉపయోగపడేలా ప్రణాళికలు సిద్ధం చేయగా గత వైసీపీ ప్రభుత్వం బకింగ్ హోమ్ కెనాల్ అభివృద్ధిని విస్మరించిందని, నేడు పరిశ్రమలు,పట్టణాల నుండి మురుగు నీరు కెనాల్ లోకి చేరుతుందని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టి మురుగు నీరు కెనాల్ లోకి చేరకుండా చర్యలు చేపట్టాలన్నారు. టూరిజం, రవాణా రంగానికి ఉపయోగపడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో దీనిని అభివృద్ధి పరచాలని కొండబాబు శాసనసభలో కోరారు.

# శాసన మండలి పవిత్రతను కాపాడాలి

- సిసిఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహం




**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** శాసన మండలి పవిత్రతను కాపాడాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కోరింది.కాకినాడ దుమ్ములో పేటలో గల విక్టరీ రివైవల్ చర్చి నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహం మాట్లాడుతూ శాసనమండలిలో జరిగినట్లు వంటి అవమానకరమైన సందర్భాన్ని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.మతపరమైన దృశ్యాలను ప్రదర్శనకు పెట్టి మండలిలో మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వైసీపీ మండలి సభ్యులు ప్రవర్తించిన తీరును ఖండించారు. ఈ విధంగా ప్రవర్తించుట వలన సమాజంలో మత సామరస్యం దెబ్బతింటుందని,గౌరవ సభ్యులు అందరు విజ్ఞతతో మత సామరస్య తను కాపాడాలని కోరారు. సమాజంలో ఏవిధమైన అసాంఘిక చర్యలకు హేతువు కాకుండగా వ్యవహరించాలి అని క్రిస్టియన్ కౌన్సిల్ కోరుతుంది. ఈ కార్యక్రమంలో పాస్టర్.ఎస్.ప్రభాకర్, కె.మోజెస్ కుమార్, రాజ్ కుమార్,ఆనంద్, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో సింహద్వార ముహూర్తం పూజ



**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ లోని వన్నారు కానూరు గ్రామం లోని కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గారు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనముగా నిర్మాణము చేస్తున్న రామాలయం నందు నూతన సింహా ద్వార ముహుర్త పూజ కార్యక్రమము శుక్రవారం నాడు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపు వెంకన్న పాండు దంపతులు, గోపు ప్రతాప్ నరేష్ దంపతులు బొలిశెట్టి నాని దంపతులు గోపు వెంకట రమణ దంపతులు ఈవన వెంకన్న దంపతులు వీర శ్రీనివాసరావు దంపతులు జొన్నల రాంబాబు ఈవన రామారావు, వీర పెద్దిరాజులు గోపు కనక పెద్ది రాజులు ఈ పూజ కార్యక్రములో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం లో గోపు సత్యనారాయణ దంపతులు పాల్గొని రాముడు అంటే కేవలం భక్తి మాత్రమే కాదని ఆయన ఒక ఆదర్శమని రామ మందిరం భారతదేశ సమగ్రతకు అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో రామాలయం ఉండాలని తెలిపారు

# కోనసీమ జిల్లా రజక నూతన కార్యవర్గం ఎన్నిక



**అమలాపురం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రజక సంఘం ఎన్నికలు అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన కమిటీ సమావేశం సభ గౌరవ అధ్యక్షులుగా కాకినాడ రామా రావు రజక ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్ట్ ర్ గొల్లపల్లి ధర్మారావు నూతన కార్యవర్గం కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా ముంజువరపు వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ అధికారపు వీరన్నబాబు, ఉపాధ్యక్షులుగా నేదునూరి కళ్యాణ్ ,మాచవరపు కామేశ్వరరావు, కాట్రేణుపాడు నాగేంద్ర,అవిడి సూర్య చంద్రరావు, పాల్లకొల్లు సత్యనారాయణ, కోటిపల్లి నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి వీర వెంకట రమణ, కమిటీ సభ్యులుగా కోనసీమ జిల్లాలో ఉన్న మండలాల వారిగా మండలానికి ఒక సభ్యుని ఒక సభ్యుని ఎన్నుకోవడం జరిగింది.

## నాగులకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన గుండె గణేష్ ముదిరాజ్ మిత్ర బృందం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్‌కు చెందిన పారునంది నాగులకు డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జాజేరావు శ్రీను,రాము,గంగారం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ మరియు మేరమ్మ నూతన గుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఈగ శ్వేత రాజు ముదిరాజ్ దంపతులు.



**కీసర, ఫిబ్రవరి 20:**(వార్తా ప్రభ)కీసర సర్కిల్ నాలుగవ డివిజన్ ఆర్ జి కే కాలనీలో సేవాలాల్ మహారాజ్ మరియు మేరమ్మ నూతన గుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, మరియు ఆర్ జీకే కాలనీ షాపర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నరేష్, కోశాధికారి మహేష్, మరియు బంజారా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పేరుతో బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తే సహించను

● కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు.తన వ్యక్తిగత స్థలంలో నిర్మాణం చేస్తున్న ఇల్లు ప్రభుత్వ భూమిపై అక్రమంగా కట్టుతున్నానని బి ఆర్ కే యూట్యూబ్ ఛానెల్‌లో రవి అనే రిపోర్టర్ తప్పుడు ప్రచారం చేశాడని ఆరోపించారు.ఈ అంశంపై రూ.5 కోట్ల పరువునష్టం దావా వేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.మీడియా పేరుతో బ్లాక్‌మెయిల్ రాజకీయాలు అంగీకరించబోమని హెచ్చరించారు.తక్షణమే సంబంధిత ఛానెల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేకపోతే చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## ఈరోజు కొత్తపేట,లక్ష్మీనగర్ ఫీడర్ల పరిధిలో మూడు గంటల పవర్ కట్.



**ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 20):**సరూర్ నగర్ పరిధిలో 11కేవి లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈరోజు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని డిఈ ఫరహత్ ఆలీ తెలిపారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2 వరకు కోతపేట్ ఫీడర్ పరిధిలో కోతపేట్ మరియు పరిసర ప్రాంతాలు, అలాగే లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో ఎస్.ఆర్. ఎల్ కాలనీ,నాగేశ్వరరావు కాలనీ, సత్యనగర్, గౌడ్స్ కాలనీ తదితర ప్రాంతాలు పవర్ కట్ ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని డిఈ విజ్ఞప్తి చేశారు.

# సందడిగా కృష్ణవేణి వికాస్ ఫేర్వెల్ డే!!

● డ్యాన్సులతో హోరెత్తించిన విద్యార్థులు ● విద్యార్థుల కెరీర్‌కు దిశానిర్దేశం చేసిన అధ్యాపక బృందం ● భావోద్వేగాల మధ్య మధుర జ్ఞాపకంగా ఫేర్వెల్ డే ● క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి










**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని ఆర్కే గార్డెన్స్ వేదికగా కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యే భవిష్యత్తుకు పునాది అని, లక్ష్య సాధనలో విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో గౌరవ అతిథులుగా కార్పొరేటర్లు సాగి సంతోష్ కుమార్, ధూళికట్ట సతీష్, గట్ల రమేష్, ముస్తఫా, నాయకులు దాసరి విజయ్ పాల్గొని విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్ అలాగే డైరెక్టర్ జమున అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ......తమ విద్యాసంస్థలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో లెక్చరర్లు తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థుల పై చదువులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం చివరలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా సినీ గీతాలకు వేసిన డ్యాన్సులు సభికులను ఎంతగానో అలరించాయి. రంగురంగుల దుస్తుల్లో విద్యార్థులు డ్యాన్సులతో వేదికను హోరెత్తించగా, కేరింతలతో ఆర్కే గార్డెన్స్ మార్మోగిపోయింది. జూనియర్లు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుక విద్యార్థుల జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్, కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు. అధిక సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో ఈ వార్షిక వీడ్కోలు వేడుక అత్యంత కోలాహలంగా ముగిసింది.

# అవినీతి తిమింగలం చిక్కింది!!

● ఏసీబి వలలో మంథని సబ్ రిజిస్ట్రార్ ● 16,500 లంచం తీసుకున్న ఆఫీసర్ ● డాక్యుమెంట్ రైటర్ హస్తం ● ఏసీబి డీఎస్పీ మధు ఆధ్వర్యంలో దాడులు



**పెద్దపల్లి/ మంథని: ఫిబ్రవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా మంథనిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు జరిపిన మెరుపు దాడిలో ఒక అవినీతి అధికారి పట్టుబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మంథని మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి బాపు అనే వ్యక్తి తన ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడం కోసం మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించగా, అక్కడి సబ్ రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్ సదరు పని కోసం రూ. 16,500 లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, వారు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగి నిఘా పెట్టారు. మంథని సబ్ రిజిస్ట్రార్ రాజేందర్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్ రషీద్ కూడా ఈ లంచం వ్యవహారంలో పాలుపంచుకుంటూ ఉండగా, బాధితుడి నుండి నగదు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇంచార్జ్ కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించి, నిందితుల నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయడానికి లంచం అడిగే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఈ ఘటన మరోసారి హెచ్చరించింది. ప్లాట్ రిజిస్ట్రేషన్ వంటి సాధారణ పౌర సేవల కోసం కూడా వేల రూపాయలు డిమాండ్ చేయడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఏసీబీ అధికారులు పట్టుబడిన అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. మంథని పరిసర ప్రాంతాల్లో ఈ దాడుల వార్త ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అవినీతికి పాల్పడే వారి వివరాలను ధైర్యంగా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని అధికారులు ఈ సందర్భంగా ప్రజలను కోరుతున్నారు.

# మున్సిపల్ కార్యాలయాల్లో ఏసీబీ దాడుల ప్రకంపనలు

● అక్రమాల పుట్టగా దుండిగల్ మున్సిపాలిటీ! ● టౌన్ ప్లానింగ్ విభాగంలో వాట్సాప్ ద్వారా లంచాల బేరసారాలు. ● భర్త కంపెనీకే నగదు మళ్లింపు.. ఏసీబి విచారణలో విస్తుపోయే నిజాలు. ● చింతల్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ జేబులో భారీగా నగదు.. వరుస దాడులతో అధికారుల వణుకు.







**దుండిగల్, ఫిబ్రవరి 20, (వార్తాప్రభ) :** మేడ్చల్ జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాలపై ఏసీబీ పంజా విసిరింది. మంగళవారం చింతల్ సర్కిల్‌లో జరిగిన సోదాల వేడి చల్లారకముందే, బుధవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు విరుచుకుపడ్డారు. ఈ సోదాల్లో టౌన్ ప్లానింగ్ నుండి శానిటేషన్ వరకు ప్రతి విభాగంలోనూ భారీగా అవినీతి అక్రమాలు జరిగినట్లు ఏసీబీ ప్రాథమికంగా నిర్ధారించింది.

**వాట్సాప్ చాట్‌లలో లంచాల చిట్టా!** దుండిగల్ మున్సిపాలిటీలో జరిగిన సోదాల్లో అత్యంత కీలకమైన ఆధారాలను ఏసీబీ సేకరించింది టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వాట్సాప్ చాట్‌ల ద్వారా లంచాల బేరసారాలు సాగించడమే కాకుండా, అక్రమంగా వచ్చిన నగదును తన భర్తకు చెందిన సంస్థకు మళ్లించినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి.

**నిబంధనలకు విరుద్ధంగా భవన అనుమతులు:** జిం3 అనుమతి ఉన్న చోట ఏకంగా జి5 అంతస్తుల నిర్మాణానికి అక్రమంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 49 భవన నిర్మాణ దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టగా, అందులో 12 దరఖాస్తులు 21 రోజుల గడువు దాటినా పట్టించుకోలేదు. సోదాల సమయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సహా ఐదుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. అదేవిధంగా శానిటరీ వర్కర్ల అటెండెన్స్ రికార్డులను ఎస్ఎఫ్ఏలు తారుమారు చేసినట్లు ఏసీబీ గుర్తించింది.

**చింతల్ సర్కిల్‌లో టాక్స్ ఇన్‌స్పెక్టర్ విచారణ** అంతకుముందు ఫిబ్రవరి 17న కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని చింతల్ సర్కిల్‌లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. టాక్స్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న వాహిద్ జేబులో అనధికారికంగా ఉన్న భారీ మొత్తంలో నగదును అధికారులు గుర్తించారు. దీనిపై కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో ఆయనను సుదీర్ఘంగా విచారిస్తున్నారు.

**బ్యాంక్ ఖాతాలపై నిఘా**దుండిగల్ సోదాల్లో పట్టుబడిన అధికారుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలను కూడా ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్రమంగావ వచ్చిన క్రెడిట్స్ మరియు ఇతర లావాదేవీల మూలాలను వెలికితీసే పనిలో ఉన్నారు. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా ప్రారంభమైన ఖాదీ మహోత్సవం





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ)** :మాధాపూర్‌లోని శిల్పారామంలో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో "ఖాదీ మహోత్సవ" పేరిట పదిరోజుల ప్రదర్శన ప్రారంభమైంది .గ్రామీణ ప్రాంతాల్లో ఖాదీ,గ్రామ పరిశ్రమల స్థాపన,అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ చేతివృత్తుల ప్రోత్సహిస్తున్నారు.తెలంగాణ, మహారాష్ట్ర,బీహార్ ,గుజరాత్ ,ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల ,హస్తకళా ఉత్పత్తులతో సుమారు 50 స్టాల్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాహితి అజ్జరపు శిష్య బృందం భరత నాట్య ప్రదర్శన ఇచ్చింది .పుష్పాంజలి, అయిగిరినందిని,భో శంభో,తిల్లాన తదితర అంశాలను హేమాన్య, ప్రణతి,దామిత, చరిత,అక్షర,లాస్య కళాకారులు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## మిద్దెల జితేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లం మహేష్




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20(వార్తా ప్రభ):**కేబుల్ టీవీ ఆపరేటర్ల శ్రేయస్సు కోసం అనునిత్యం పోరాడుతూ వారి హక్కుల సాధనలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు, బీసీఎన్ న్యూస్ ఛానల్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ చైర్మన్ మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు చంపాపేట్‌లోని బీసీఎన్ ఛానల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఎన్ ఛానల్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అల్లం మహేష్, కర్మంఘాట్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ డైరెక్టర్ సింగంశెట్టి శ్రీనివాస్, కూకట్‌పల్లి రిపోర్టర్ పవన్ కుమార్, అల్లం వెంకట్ రావు, రాఘవేంద్ర ఠాకూర్, సాధనవేనీ శ్రీనివాస్ తదితరులు పాల్గొని మిద్దెల జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మీడియా ప్రతినిధులు, సన్నిహితులు పెద్ద ఎత్తున హాజరై మిద్దెల జితేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేబుల్ టీవీ రంగ అభివృద్ధి, ఆపరేటర్ల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సమాజ సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తూ, మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన నాయకుడిగా మిద్దెల జితేందర్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా కేబుల్ టీవీ ఆపరేటర్ల సంక్షేమం కోసం మరింతగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా శ్రీ సద్గురు రవిదాస్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):**హఫీజ్‌పేట్ సాయి నగర్ కాలనీలో శ్రీ సద్గురు రవిదాస్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కాలనీ వాసులు సన్నాహాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే,పి.ఏ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ,హఫీజ్‌పేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్‌లను ఆహ్వానించారు.మోచి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహ్వాన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాందేవ్,సభ్యులు విశ్వనాథ్,ప్రభు తదితరులు పాల్గొని నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## 'ఛత్రపతి ఖడ్గసేన' ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు

● హనుమాన్ మందిరం నుండి రంగా నగర్ వరకు భారీ ర్యాలీ. ● జై శివాజీ నినాదాలతో మారుమోగిన వీధులు. ● పాల్గొన్న పలువురు నాయకులు మరియు యువత.





**కుత్బుల్లాపూర్/జగదిరిగుట్ట, ఫిబ్రవరి 20, (వార్తాప్రభ) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో అత్యంత వైభవంగా జరిగాయి. ఛత్రపతి ఖడ్గసేన యూత్ నాయకుడు లానా ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రంగా నగర్ వరకు సాగింది. ర్యాలీ పొడవునా యువత శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలను కొనియాడుతూ చేసిన నినాదాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. శివాజీ చూపిన ధర్మ మార్గంలో నడవాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, కృష్ణ గౌడ్, పులి బలరాం, మహేందర్, చెన్నయ్య, రాజేందర్, చందు, దినేష్ మరియు ఖడ్గసేన యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వీటికి మాత్రమే ఉచితాలు అడుగుదాం

కాదేదీ ఉచితానికి అనర్హం. ఈ ప్రకృతిలో సమస్తం శ్రమైక జీవన సౌందర్యం. అంటే శ్రమ చేస్తేనే ఏదైనా దక్కేది. అంతే తప్ప ఉచితంగా కాదు అని పెద్దలు చెబుతారు. ఉచితం అని నీకు దక్కినది మరొకడి శ్రమ నుంచి దోచుకుని వచ్చి పెడుతున్నది అని గ్రహించాలి. అంటే వేరొకరి శ్రమ మరొకరికి ఉచితం అవుతోంది అన్న మాట. మరి ఇది వివక్షకు దారి తీయదా. సమాజంలో కొన్ని వర్గాలకు అసూయ కలగదా అన్నది ఒక వైపు చర్చ అయితే మరో వైపు ఇస్తూ పోతూ ఉంటే ఉచితాలు గుది బండలుగా మారుతాయి అని కూడా అంటారు. కొండలైన తరిగిపోవు కూర్చుని తింటే అని ఒక సామెత కూడా ఉంది.అన్నమో రామచంద్రా అని అల్లాడిన వారికి సహాయం చేయాలి. దానిని ఎవరూ తప్పు పట్టలేరు. ఏ సమాజంలో అయినా ఆర్థికంగా వెనకబడిన వారు ఉంటారు. వారిని ఆదుకోవడం సమాజ లక్షణం. అంటే ప్రభుత్వాల కర్తవ్యం కూడా. కానీ అదే సమాజ బాధ్యతలో అతిగా వ్యవహరిస్తే ఆ ఉచితాలు అనుచితాలు అవుతాయని అంటున్నారు. ఏది ఏవరికి ఎంతవరకూ ఇవ్వాలో చూడాలి. ఆ మీదట అది స్టాప్ చేయాలి. అంతే తప్ప ప్రతీదీ ఫ్రీ అంటూ ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు చేసే విన్యాసాల మీదనే దేశ అత్యున్నత న్యాయ స్థానం తప్పుపట్టింది. కీలక వ్యాఖ్యలను చేసింది. ఇలా ఇస్తూ పోతే రెవిన్యూ లోటు పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దేశ అభివృద్ధికి విఘాతం కలుగుతుందని కూడా స్పష్టంగా చెప్పింది. అందరికీ ఉచితం అన్నడంలో అర్థమే లేదని కూడా ఆక్షేపించింది.ప్రజలను సోమరిపోతుల మాదిరిగా చేస్తూ పోతే ఒక వెనిజులా దేశం కథ లాంటిదే అవుతుంది అన్నది మేధావుల మాట. కష్టించి పని చేయడం నేర్పాలి. వారికి ఉపాధి అవకాశాలకు బాటలు వేయాలి తగిన ప్రోత్సాహం అందించాలి. వారి చేత కుటీర పరిశ్రమలు పెట్టించాలి. అంతే తప్ప ఫ్రీగా సొమ్ములు అంటూ నగదు బదిలీ పథకాలను అమలు చేసుకుంటూ పోతే ఖజానాకి చిల్లు తప్ప చివరికి మిగిలేది ఏదీ లేదని అంటున్నారు.చదువును ఉచితం చేయాలి. ప్రతీ విద్యార్థి డిగ్రీ చదివేంతవరకూ ఫీజు లేకుండా ఉచితంగా ప్రభుత్వం చదివిస్తుంది అని హామీ ఇవ్వాలి. అది పథకంగా అమలు చేయాలి. అలాగే ఉచితంగా వైద్యం కూడా ఇవ్వాలి. ప్రాణానికి ఆరోగ్యానికి సంబంధించిన విషయం ఇది. అందువల్ల పేదలు వైద్యానికి దూరం అవుతున్నారు. కాబట్టి ఉచితం ఆరోగ్యం విషయంలో తప్పనిసరి. దానికి పథకాలు పెట్టినా భేష్ అంటారు. అలాగే పంట పండించే రైతులు అవసరం అయిన ఎరువులు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి. లేదా సబ్సిడీ మీద అయినా ఇవ్వాలి. రైతు లేకపోతే మనిషి జీవనం లేదు, ఆహారం అంతకంటే లేదు, అందువల్ల వ్యవసాయ రంగానికి ఉచితాలు అమలు చేసినా తప్పు పట్టేది ఉండదు. అలా కాకుండా ఇచ్చే ఏ ఉచితం అయినా దండుగ మారినదే అని అంటున్నారు.ఉచితాల మీద ఆశ పడడం కంటే ప్రజలు అవగాహన పెంచుకోవాలి. మన దేశం మన రాష్ట్రం బాగుండాలని అప్పులు లేని విధంగా ఉండాలని కోరుకోవాలి. ఉచితం ఇస్తున్నారు మనకేమి పోయింది అనుకుంటే రేపటి రోజున అప్పుల కుప్ప అయిన రాష్ట్రాలలో పౌరులుగా వడ్డీలు కట్టేది కూడా ప్రజలే అని గుర్తు పెట్టుకోవాలి. సుప్రీంకోర్టు హిత వచనాలతో అయినా రాజకీయ పార్టీలు అలాగే ప్రజలు కూడా నూతన ఆలోచనలతో ముందుకు సాగితే ఉచితాలకు ముగింపు కార్డు పడుతుంది.

## శేషాద్రిరావు ఇంజినీరింగ్‌లో మెగా వైద్య శిబిరం.



గుడ్లవల్లేరు :ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరిం గ్ కాలేజీలో గుడివాడ రోటరీ క్లబ్ వారిచే శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ రోటరీ క్లబ్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ చేతుల మీదుగా ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆరోగ్యం మన సంపదని, బోధనలో, సేవలో, బాధ్యతల్లో, ఎంత ముందుంటామో, మన ఆరోగ్య సంరక్షణలో కూడా అంతే ముందుండాలని డాక్టర్ కరుణకుమార్ అన్నారు. ఈ హెల్త్ చెకప్ క్యాంప్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచుకొని, అవసరమైన తగు జాగ్రత్తలు వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవాలని ఆయన సూచించారు. గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులకు, హాజరైన వైద్య సిబ్బందికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో విజయవాడ పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ హృద్రోగ నిపుణులు డాక్టర్ పి.ఆకాష్ , డాక్టర్ బి.కారుణ్య చక్రవర్తి, క్రిటికల్ కేర్ వైద్యుడు డాక్టర్ జి.ఆంజనేయులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి అవసరార్థులకు తగిన వైద్య సలహాలు, సూచనలు చేశారు. గుడివాడ రైజ్ హాస్పటల్ అధినేత డాక్టర్ లల్కి చీకటి విచ్చేసి ఎముకల బలహీనతను చెప్పే నూతన పరికరం ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఇంకా ఈ వైద్య శిబిరంలో ఈ.సి.జి., 2డి - ఎకో పరీక్షలు నిర్వహించారు. స్పెక్ట్రమ్ డయాగ్నోస్టిక్స్ వైద్యుల పర్యవేక్షణలో రక్తపోటు, మధుమేహ పరీక్షలు చేశారు.

## అక్షర ఆణిముత్యాలు



పుస్తకాల కాంతిలో
పెంచుకో విజ్ఞానము
అద్భుతమైన మెదడులో
నింపుకో కడు వికాసము
అక్షరాల నింగిలో
మెరియాలి తారకలా
సంతస సాగరంలో
ఎగరాలి కెరటంలా
అనురాగాల వాడలో
అనుబంధాల కోటలో
కలసిమెలసి ఉందామా!
అన్యోన్యత తోటలో
పాటలోని పల్లవిలా
మాటలోని మధురంలా
మనుషులంతా ఒక్కటై
మూటలోని పసిడిలా

-గద్వాల సోమన్న,

గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు,సెల్:9966414580

# సఫాయి మిత్ర సురక్ష శిబిరం ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలలో పాల్గొనండి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)సఫాయి మిత్ర సురక్ష శిబిరం ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలలో పాల్గొని పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ, దుర్గాపురం, ఇన్నర్ రింగ్ రోడ్, సింగ్ నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు.పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా సఫాయిమిత్ర సురక్ష శిబిర్ లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారిని ఆరోగ్యంగా చూసుకునే బాధ్యత ప్రజారోగ్య అధికారులదని, తరచుగా వివిధ ప్రదేశాల్లో సఫాయిమిత్ర సురక్ష శిబిరం నిర్వహించి పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకమైన ఆరోగ్య పరీక్షలు చేస్తుండాలని అధికారులను ఆదేశించారు.జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో జరుగుతున్న రోడ్డుపై ప్యాచ్ వర్క్ లను పరిశీలించారు. అక్కడ పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది కలగకూడదని, డ్రైనేజ్ లో ఎటువంటి ఆటంకాలు లేకుండా పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. బుడమేరు కాలువలో ఎప్పటికప్పుడు గుర్రపు డెక్కలను తొలగించాలని నీటిపారుదలలో ఎటువంటి అవరోధాలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు తప్పనిసరి





విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నగర పాలక సంస్థ బయాలజిస్ట్. వి కామేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రశాంతి నగర్, ఎన్ ఎస్ ఎమ్ స్కూల్ రోడ్, ఆచార్య రంగా నగర్, కృష్ణలంక, పసుపుతోట పరిసర ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలర్లు, పూల కుండీల్లో నీటిని తరచుగా మార్చాలని పేర్కొన్నారు. కొబ్బరి బోండాలు, పాత టైర్లు, కాళీ డబ్బాలో నీరు నిలిచి ఉండకుండా చూసుకోవాలన్నారు. వీధుల్లో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, బయోలజీస్ట్ కామేశ్వరరావు, సబ్ యూనిట్ అధికారి రామ చంద్ర రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# వైసిపి కల్తీ నెయ్యి అంశం పక్క దారిపట్టించేందుకే హెరిటేజ్‌పై దుష్ప్రచారం

● టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం ● ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం ● బ్లూ మీడియా తప్పుడు కథనాలపై ఢిల్లీ హై కోర్ట్ మందలించిన వైసిపి నాయకులకు బుద్ది రాలేదు ● ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... మరోసారి బుద్ది చెప్పటం ఖాయం ● హెరిటేజ్‌పై దుష్ప్రచారం ఆపాలంటూ హెచ్చరిక

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆ అంశం పక్క దారి పట్టించేందుకు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కల్తీ నెయ్యి వ్యవహారంలోకి కావాలనే నారా భువనేశ్వరి నడుపుతున్న హెరిటెజ్ సంస్థ పై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం మండిపడ్డారు.వైసిపి నాయకులు హెరిటెజ్ సంస్థ పై చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ నేతల ఆరోపణలు "దొంగే దొంగ అని అరుస్తున్నట్లు" ఉన్నాయని విమర్శించారు. స్వార్థ రాజకీయ లాభాల కోసం వైసిపి నాయకుడు బొత్స సత్యనారాయణ, మీడియా దృష్టి ఆకర్షించేందుకు హెరిటేజ్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరన్నారు. ఈ నెల 14 వ తేదీన బ్లూ మీడియా పత్రికలో ప్రచురించిన కథనాలను సోషల్ మీడియాలో తొలగించాలని ఢిల్లీ హైకోర్టు చెప్పినా, కోర్టు ఆదేశాలను వైసీపీ బేఖాతరు చేసి... విమర్శలకు దిగుతోందని గురునాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థ రూ.100 కోట్ల పరువు నష్టం దావా కూడా దాఖలు చేసినట్లు తెలిపారు. శాసనమండలిలో వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించమంటే... వాకౌట్ చేస్తూ బయటకు వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు..హెరిటేజ్ సంస్థను నారా భువనేశ్వరి సుమారు 33 సంవత్సరాల క్రితం కేవలం రూ.4 కోట్ల పెట్టుబడితో ప్రారంభించగా, ఈ సంస్థ 4 వేల కోట్ల టర్నోవర్‌తో ఎదిగి, దాదాపు మూడు లక్షల మంది పాడి రైతులకు ఆదాయ వనరుగా నిలుస్తోందన్నారు. నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, 300 మందికి పైగా నిపుణులతో ఉత్పత్తుల పరీక్షలు నిర్వహించే పారదర్శక వ్యవస్థగా హెరిటేజ్ నిలిచిందని వివరించారు.హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేని సంస్థలను కలిపి చూపిస్తూ వైయస్సార్‌సీపీ నేతలు



తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బోలే బాబా మిల్క్ ప్రొడక్ట్స్ కు హెరిటేజ్‌తో సంబంధం వుందని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదే విధంగా ఇందాపూర్ సంస్థకూ హెరిటేజ్‌తో ఎలాంటి సంబంధం లేదని, ఆ సంస్థ ప్రతినిధులే స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. హెరిటెజ్ సంస్థ తొమ్మిది రాష్ట్రాల్లో పారదర్శకమైన ఉత్పత్తులతో ముందుకెళ్తోందని వివరించారు. వైసిపి హయంలో బ్లూ మీడియా భారతి సిమెంట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా వ్యవహరించిన విషయాలు అందరికీ తెలిసినవేనని అన్నారు. వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలకు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారని... ఏపీలో వైసీపీ మనుగడ సాగించలేదని గురునాథం దుయ్యబట్టారు.సీఎంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, టిడిపి క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్ పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తి పారవశ్యం: 'ధర్మపథం'లో అలరించిన భక్తిరంజని



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన భక్తిరంజని కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.?ప్రముఖ గాయని శ్రీమతి లంక మీనాక్షి మరియు శిష్య బృందం శుక్రవారం సాయంత్రం సుమధుర కీర్తనలతో అమ్మవారి సన్నిధిలో భక్తిరసాన్ని పండించారు.ఈకార్యక్రమం 'వాతాపి గణపతిం భజే' కీర్తనతో గణపతి ప్రార్థనతో వైభవంగా ప్రారంభమైంది.?అనంతరం 'మాయాతీత స్వరూపిణి', 'హిమగిరి తనయే', 'సరసిజనాభ సోదరి', 'కనకశైల విహారిణి' వంటి ప్రసిద్ధ కీర్తనలను లంక మీనాక్షి బృందం శ్రావ్యంగా ఆలపించారు. ?విశేషంగా 'భాగ్యదలక్ష్మి బారమ్మ', 'కంటి శుక్రవారము' వంటి కీర్తనలతో సభలో భక్తి వాతావరణం నెలకొంది.చివరగా 'ఇందిరావారికీ' మంగళ హారతితో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.?ఈ కార్యక్రమంలో లంక మీనాక్షితో పాటు లంక కళ్యాణి, ఎ. అభిజ్ఞ, పి. యుక్తశ్రీ, టి. మేధ తదితర కళాకారులు పాల్గొని తమ గాన మాధుర్యంతో భక్తులను ముగ్ధులను చేశారు. దేవస్థానం అధికారులు కళాబృందానికి దర్శనం, ప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాకారుల ప్రతిభను అభినందించారు.

## నిరుద్యోగ యువత కు ఉచిత నైపుణ్య శిక్షణ

విజయవాడ, ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన మరియు సీడ్‌ఏపి సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ, కరెన్సీ నగర్ బ్రాంచి ప్రతినిధి కిలారు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులకు మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ మరియు ఉచిత భోజన-వసతి సదుపాయంతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన చెప్పారు.అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులు అయివుండాలని, వయస్సు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలని మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు.శిక్షణా కాలంలో సి.ఎన్.సీ టర్నింగ్ ఆపరేటింగ్ తో పాటు ఎంఎస్ ఆఫీస్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూలకు సన్నద్ధత తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు 98485 27798 ఫోన్ నెంబర్ కు కానీ లేదా నాగార్జున నగర్ కాలనీలోని ఆయుష్ హాస్పిటల్ రోడ్లో గల ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయం లో కానీ సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

# ఎమ్ ఎస్ బేగ్ కి అభినందనలు తెలిపిన ఎస్ పి శేషగిరిరావు



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెస్ బేగ్ ని ఎపి పి.టి.డి (ఆర్టీసీ) బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి. శేషగిరిరావు విద్యాధరపురంలోని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించవలసిందిగా వారిని కోరడం జరిగింది. వారు స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాదాల. తిరుపతిరావు, పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టారీత్యా చర్యలు





విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు అన్నారు. సర్కిల్-3 సర్కిల్ పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన కేసులు పై శుక్రవారం సర్కిల్-3 కార్యాలయంలో ఏర్పాటుచేసిన మొబైల్ కోర్టులో విచారణ జరిపారు. న్యాయమూర్తి గోలీ లెనిన్ బాబు మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువులు ఉంచిన, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోడ్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లగించిన 15 మందిపై విచారణ జరిపి రూ.3,940/- జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, బాలాజీ శ్రీనివాస మూర్తి , శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అప్రూవల్ కోసం ఉపాధ్యాయుల వ్యక్తిగత హాజరు విధానం నిలిపివేయాలి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

విజయవాడ, ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఎడిట్ మరియు అప్రూవల్ కోసం హై స్కూల్ ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా ఏం.ఈ.ఓ. కార్యాలయాలకు రావాలని ఒత్తిడి చేయడం తక్షణం నిలిపివేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.అవసరమైన డిక్లరేషన్‌లు ఇప్పటికే ప్రధానోపాధ్యాయుల ద్వారా సమర్పించబడి ధృవీకరణ పూర్తయిన నేపథ్యంలో మళ్లీ కార్యాలయాలకు హాజరు కావాల్సిన అవసరం లేదని సంఘం పేర్కొంది. ఈ విధానం ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగించి బోధన కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తోందని తెలిపింది.ప్రధానోపాధ్యాయుల ద్వారా సమర్పించిన వివరాల ఆధారంగా అప్రూవల్ పూర్తి చేయాలని, ఉపాధ్యాయులను వ్యక్తిగత హాజరు నుంచి మినహాయించాలని ప్రభుత్వం తక్షణ ఆదేశాలు జారీ చేయాలని సంఘం కోరింది.

# ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని నిజం చేసేందుకు విజయవాడ నగర పాలక సంస్థలో పరిధిలోగల అన్న క్యాంటీన్లకు నూతనంగా అడ్వైజరీ కమిటీలను ఏర్పాటుగా, నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నూతన భవనం లో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ సీఈవో వంశీధర్ పోతుల దిశా నిర్దేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రతి అన్న క్యాంటీన్ కి ఒక కార్పొరేటర్, వార్డ్ శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, వార్డ్ వుమన్ అండ్ వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, ఎన్జీవో సభ్యులు, స్వయం సహాయక బృంద సభ్యులు, నోడల్ ఆఫీసర్ ను అడ్వైజరీ కమిటీగా ఏర్పాటు చేశారని వీరందరూ సమన్వయంతో అన్న క్యాంటీన్లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.ప్రజా ప్రతినిధులు ఈ కమిటీకి చైర్మన్గా నిర్వహిస్తూ, అన్న క్యాంటీన్లో ఎటువంటి సమస్యలు తలెత్తనివ్వకుండా చూసుకోవాలని, కమిటీలో ఉన్న ఇతర సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చంటి, ముమ్మనేని వెంకటప్రసాద్, పొట్లూరు శివ సాయి ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, ఎన్జీవోలు, నోడల్ ఆఫీసర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# పత్తి రైతుపై విధి పగ!!

- షార్ట్ సర్క్యూట్ సెగ.. కష్టమంతా బుగ్గిపాలు
- గోలివాడలో అగ్నిప్రమాదం ● మంటల్లో కలిసిన పత్తి పంట ● సగం వరకు కాలిపోయిన ఇల్లు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు





**పెద్దపల్లి/ అంతర్గాం: ఫిబ్రవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆటో డ్రైవర్ ఎండి ఖజామియా ఇంట్లో భారీ అగ్నిప్రమాదం సంభవించి, నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల పత్తితో పాటు ఇల్లు 50% వరకు దగ్ధమైంది. ఎంతో కష్టపడి పండించిన పంట అమ్ముకుందామనుకున్న తరుణంలో, ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సుమారు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లి రైతు కుటుంబం రోడ్డున పడింది. స్థానికులు మంటలను అదుపు చేసేలోపే ఆస్తి నష్టం జరగగా, విషయం తెలుసుకున్న రెవెన్యూ ఆర్.ఐ. శ్రీమాన్, వ్యవసాయ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. రెక్కాడితే గానీ డొక్కాడని తమ పరిస్థితిని చూసి ప్రభుత్వం కనికరించి, తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు ఖజామియా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. విధి వంచించిన ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదం ఆ గ్రామంలో విషాదాన్ని నింపగా, బాధితులకు ప్రభుత్వ సాయం అందాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విగ్రహ ప్రతిష్టకు రావలసిందిగా వడ్డేపల్లికి ఆహ్వానం



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 20(వార్తాప్రభ)**కూకట్ పల్లి జోన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ పునః నిర్మాణానికి సహకరించి సహాయ సహకారాలు అందించినందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు వడ్డేపల్లికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నిర్వాకులు జి.సంజీవరెడ్డి, చలపతిరావు,ఆస్కానీ వెంకటస్వామి సాగర్, సిహెచ్ అనిల్ రావు,ఆర్కే దయాసాగర్, జి నరసింహారెడ్డి,సిహెచ్ ధర్మారావు, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ నగర్ కు ఇళ్ల పట్టాలిప్పించండి

**ఎమ్మెల్యే వసంతకు స్థానికుల వినతి**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి నెహ్రూ నగర్ లో నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి నెహ్రూ నగర్ లో 38 కుటుంబాలు నివసిస్తున్నాయని చెప్పారు. సీసీ రోడ్లు, వీధి దీపాలు, కుళాయిలు ఉన్నాయని, ఇంటి పన్నులు విధిస్తున్నారు కానీ ఇళ్ల పట్టాలు ఇవ్వలేదన్నారు. తమ తాతల కాలం నుంచి గుంతలు, గోతులు పూడ్చి ఎండకు ఎండి, వానకు తడిసి ఎన్నో ఇబ్బందులు, కష్టాలు పడి 1974 నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నట్లు ఎమ్మెల్యే వసంత దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వసంత ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 3వ వార్డు టీడీపీ నాయకుడు దామెర్ల వెంకట్రావు, నెహ్రూ నగర్ కు చెందిన టి.తంబీ కుమార్, జి.మాణిక్యాలరావు, వి.రాజీవ్, వి.విజయ బాబు, ఎం.సుశీల, ఎం.సునీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి మాత దేవాలయంలో యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ

**దుబ్బాక,ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని రామక్కపేట, ధర్మాజీపేట, చౌదరిపల్లి, శివారుల్లోని ఆకారం రోడ్డులో నూతనంగా ఏర్పడిన శ్రీ గాయత్రి మాత దేవాలయంలో యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధిపై కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక నజర్: సీఎం సలహాదారుకు వినతి

- వేం నరేందర్ రెడ్డిని కలిసి నియోజకవర్గ సమస్యల వివరణ.● రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం. ● సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సలహాదారు.



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టించే లక్ష్యంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కీలక అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గంలోని పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ని హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

**ప్రజల ఇబ్బందులపై సమగ్ర వివరణ**

ఈ భేటీలో నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను హన్మంత్ రెడ్డి వివరించారు:

**మౌలిక సదుపాయాలు** : నియోజకవర్గంలోని రహదారుల దుస్థితి, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థపై చర్చించారు.

**ప్రజా అవసరాలు** : పార్కుల అభివృద్ధి మరియు వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. హన్మంత్ రెడ్డి వినతిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన నిధులు మరియు అనుమతులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. లక్ష్మీ రెడ్డి, రషీద్, సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 2026 ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 2026 ఇంటర్ పబ్లిక్ పరీక్షలు



**హైదరాబాద్ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ లోని వనిత మహా విద్యాలయం ఆడిటోరియంలో శుక్రవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయప్రద భాయ్ హాజరై ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు.పరీక్షలు సజావుగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి పరీక్షా కేంద్రంలో మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని ఆమె సూచించారు. గడియారాలు, తాగునీరు, మరుగుదొడ్లు, సరిపడా బెంచీలు వంటి సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు.ప్రశ్నాపత్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటిని పోలీస్ స్టేషన్‌లో భద్రపరచి, నిర్ణీత సమయానికి మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. అలాగే టిజిబిఐఈ నుంచి అందే పరీక్షా



సామగ్రిని సక్రమంగా స్వీకరించి, బ్లాంక్ బార్‌కోడ్ షీట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.అన్ని వివరాలను TGBIE m-Services యాప్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పరీక్షలను నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇసి కన్వీనర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు (సి ఎస్), డిపార్ట్‌మెంటల్ అధికారులు (డి ఓ)లు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం రక్త సంబంధంపై కత్తితో దాడి!!

- కొబ్బరి కత్తితో ముగ్గురిపై మృత్యు వేట ● పిన్ని, తమ్ముడిపై అన్న హత్యాయత్నం
- పోలీసుల వేట....నిందితుని అరెస్ట్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గోదావరిఖని మార్కండేయ కాలనీలో ఆస్తి వివాదం, వ్యక్తిగత కక్షలతో పిన్ని, బాబాయ్ కుమారుడిపై కత్తితో ప్రాణాంతక దాడికి పాల్పడిన నిందితుడు గాడిచెర్ల రామ్ దూత్‌ను వన్ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బిటెక్ చదివి చర్మవ్యాధితో ఇంట్లోనే ఉంటున్న నిందితుడు, తన తండ్రికి ఉన్న అనారోగ్య సమస్యల దృష్ట్యా పిన్ని నడుపుతున్న కిరాణా షాపులోని సిగరెట్లు, గుట్కా వాసనల వల్ల ఇబ్బంది కలుగుతోందని, అలాగే బాబాయ్ కుటుంబాన్ని అంతం చేస్తే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని పథకం వేశాడు. ఇందుకోసం గతేడాది అక్టోబర్‌లో అమెజాన్ ద్వారా కొబ్బరి కత్తిని కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్న రామ్ దూత్, ఫిబ్రవరి 20వ తేదీ తెల్లవారుజామున 5 గంటల సమయంలో పిన్ని సుమిత్ర బాత్‌రూమ్‌కు వెళ్లిన తరుణంలో ఆమె ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న ప్రణయ్ (22) ఛాతీ, మెడపై విచక్షణారహితంగా దాడి చేశాడు. అడ్డువచ్చిన సుమిత్ర తల్లి కొమురమ్మను, అనంతరం పిన్ని సుమిత్రను కూడా కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు అడ్డుకోవడంతో నిందితుడు రక్తపు మరకలతో ఉన్న బట్టలు మార్చుకుని అక్కడి నుండి పారిపోగా, గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తమ సిబ్బందితో కలిసి ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని, దాడికి ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు వెల్లడించారు.

# కొండపల్లి బొమ్మలు ప్రపంచ ప్రాచుర్యం కల్పించాలి

- రేపటి నుంచి మార్చి 8 వరకు కొండపల్లి బొమ్మలు - 2026 పోటీలు

- జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** సంప్రదాయ కొండపల్లి బొమ్మల కళను మరింత సృజనాత్మకంగా మార్చి డిజిటల్ మార్కెటింగ్ ద్వారా ప్రపంచ ప్రాచుర్యం పొందే ఉద్దేశంతో కొండపల్లి బొమ్మల పోటీలు - 2026 నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. కొండపల్లి బొమ్మల కాలనీలోని ఎక్స్ పీరియన్స్ సెంటర్ లో బొమ్మల పోటీలను పురస్కరించుకుని శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీలు ఫిబ్రవరి 22 నుంచి మార్చి 8 వరకు జరగనున్నాయని చెప్పారు. నమోదు కోసం ఫిబ్రవరి 21 చివరి తేదీ అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వహించే ఈ కార్యక్రమ విజేతలకు రూ.లక్ష నగదు బహుమతి, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. సంప్రదాయ కళను ప్రోత్సహించి కళాకారుల జీవనోపాధి అవకాశాలు మెరుగుపర్చడమే ఈ పోటీల లక్ష్యమన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో కృష్ణన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కొండపల్లి బొమ్మలకు బ్రాండ్ విలువ పెంచనున్నట్లు చెప్పారు. ఈ - కామర్స్ వేదికలను ఏర్పాటు చేయడం, డిజిటల్ మార్కెట్ సృష్టించడం వంటి కీలక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ కొండపల్లి ఆర్టిసన్ సొసైటీ, స్థానిక ప్రజలు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు కాళాకారుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. వారసత్వం మరియు సంస్కృతి, జెన్ జెడ్ అండ్ ఆధునికత, పండుగలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మరియు ఇతరములు వంటి అంశాలపై బొమ్మలు తయారు చేయాలని సూచించారు. బొమ్మల తయారీలో కేవలం తెల్ల పొనికి చెక్కనే ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకట రత్నం, పర్యాటక శాఖ అధికారులు, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మున్సిపల్ చైర్మన్‌గా పత్యానాయక్ ప్రమాణ స్వీకారం.

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.**

**ఎల్బీనగర్/ వార్తప్రభ (ఫిబ్రవరి 20):**ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్‌గా పత్యానాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌గా తల్లోజు గీత పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ఆమనగల్ మున్సిపాలిటీని అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతానని తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# పేదల కళ్ళల్లో ఆనందమే... ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**తెలంగాణ రాష్ట్రంలో... మళ్లీ ఇందిరమ్మ సంక్షేమ పాలన**

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**జవహర్ నగర్ ఫిబ్రవరి 20: (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ సంక్షేమ పాలన మొదలైందని పేదల కళ్ళల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ స్వర్ణయుగలంలా మారుతుందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ మల్లికార్జున యాదవ సంఘం కాలనీలో నూతనంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్ళను జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ , సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జవహర్ నగర్ లో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు వచ్చాయని, లబ్ధిదారులు ఇళ్ళు పూర్తయినందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో అత్యధికంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుందంటే ప్రజా పాలనకు ప్రజలు జై కొట్టారని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, సతీష్ గౌడ్, బల్లి శ్రీనివాస్, యాదగిరియాదవ్, వినయ్ కుమార్, అజయ్, సాయికృష్ణ, పద్మారావు, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో జోయాలుక్కాస్ నూతన షోరూం ప్రారంభం.



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 20):**వనస్థలిపురం పరిధిలోని పనామా చౌరస్తాలో ప్రముఖ జోయాలుక్కాస్ ఆభరణాల సంస్థ నూతన షోరూం ఘనంగా ప్రారంభమైంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిల్డింగ్ ఓనర్ బొమ్మిడి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన ఆభరణాలు అందుబాటులోకి తీసుకురావడంలో జోయాలుక్కాస్ కీలక పాత్ర పోషిస్తుందని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ షోరూం ప్రతినిధులు మరియు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడా నరసింహ అవార్డు గ్రహీత పారువెల్లి దుర్గ భవానికి ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ చేతుల మీదుగా ఘన సన్మానం.



**ఎల్బీనగర్ /వార్తప్రభ (ఫిబ్రవరి 20):**ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ చేతుల మీదుగా ఉయ్యాలవాడా నరసింహ అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక కార్యకర్త మరియు పత్రిక ఇన్‌చార్జ్ పారువెల్లి దుర్గ భవానిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ మాట్లాడుతూ..,దుర్గ భవాని సమాజ సేవలో,పత్రికా రంగంలో, మానవ హక్కుల పరిరక్షణలో మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు.ఆమెకు లభించిన ఈ అవార్డు ఆమె విశిష్ట సేవలకు గౌరవ సూచికమని పేర్కొన్నారు.అనంతరం,దుర్గ భవాని మాట్లాడుతూ...ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ అన్నెం కోటి రెడ్డి, లయన్ డాక్టర్ బి విజయ్ రంగ వీజీకే, మల్లేశం, చైతన్యపురి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ తదితరులు పాల్గొని దుర్గ భవాని కి శుభాకాంక్షలు తెలిపారు.

## బొలారం లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు స్థాపింగ్



**మల్కాజిగిరి :ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బొలారం, చుట్టూ ప్రక్కల ప్రాంత ప్రజల సౌకర్యం కొరకు బొలారం లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు నిమిషం ఆగేలా రైల్వే చర్యలు తీసుకుంది. నిజామాబాద్ నుండి తిరుపతి వెళున్న రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు బొలారం ప్రజలు ఘన స్వాగతం పలికారు. బొలారం లో హాల్ట్ ఏర్పాస్తూ చేసినందుకు ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జెడ్ ఆర్ యూ సి సి మెంబెర్ నూర్, అంబికా టెంపుల్ సభ్యులు, రైల్వే సిబ్బంది పాల్గొని రైల్ ఇంజిన్ కు పూల మాల వేసి హాల్ట్ ఇచ్చిన రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

● గౌరవ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ పెద్ద ఖాసిం




**నూజివీడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుంచి చట్టాలపై, న్యాయ వ్యవస్థ పై అవగాహనతో ఉండాలని గౌరవ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ పెద ఖాసిం అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నూజివీడు మెటాస్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రధానంగా విద్య హక్కు చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్ లపై అవగాహన కలిగించారు. తద్వారా సమాజంలో నెలకొన్న అనేక రుగ్మతలను అరికట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్.కే.డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు ను సందర్శించిన జిల్లా న్యాయమూర్తి



**నూజివీడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు నూజివీడు సబ్ జైలును జిల్లా న్యాయమూర్తితో కలిసి అధికారులు సందర్శించారు. జైలులో ఖైదీల మధ్య కులవివక్ష ఏమైనా జరుగుతున్నదా..? అని గౌరవ నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి ఏ నాగ శైలజ గారు విచారించారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి డిప్యూటీ తాసిల్దార్, డి.ఎం.హెచ్.వో. ఏలూరు వారు, నూజివీడు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, నూజివీడు అడిషనల్ డీఎంహెచ్ఓ, నూజివీడు రూరల్ సిఐ ఈరోజు నూజివీడు సబ్ జైల్ ను సందర్శించారు. ఖైదీల యొక్క సదుపాయాల గురించి, హెల్త్ ప్రాబ్లమ్స్ గురించి గౌరవ న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు.

# రామవరం -తాళ్లూరు బైపాస్‌పై పునఃసమీక్ష చేయాలి

-ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రైతుల ప్రయోజనాల దృష్ట్యా,జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గం పరిధిలో రామవరం--తాళ్లూరు గ్రామాల మధ్య ప్రతిపాదించిన 10.45 కి.మీ బైపాస్ రహదారి నిర్మాణాన్ని పునఃసమీక్షించాలని వారు కోరారు. ఈ ప్రాజెక్టు అమలు వల్ల ఇప్పటికే పలుమార్లు భూసేకరణలో భూములను కోల్పోయిన వందలాది రైతు కుటుంబాలు మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. మొత్తం 154.93 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూములు ప్రభావిత మవుతున్నాయని, రైతుల జీవనోపాధి దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతులకు అన్యాయం జరగకుండా, వ్యవసాయ భూములను కాపాడే విధంగా ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రతినిధులు కోరారు.

# "రైతు ఆదాయ రెట్టింపు లక్ష్యంగా "భారత్ విస్తార్"



**రాజాం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆధ్వర్యంలో 2026-2027 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ ను ఫిబ్రవరి ఒకటో తేదీన లోక్ సభ ప్రవేశ పెట్టడం తెలిసిందే, ఈ బడ్జెట్లో రైతులకు అత్యధిక ప్రాధాన్య ఇవ్వడం జరిగింది, దానికి అనుగుణంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 17 ఫిబ్రవరి తేదీన రాయపూర్ వేదికగా "భారత విస్తార్" ప్రారంభించడం జరిగింది, వ్యవసాయ వ్యర్థాల నుంచి సంపద సృష్టికి సైకిల్ డిజైన్ చేయటం జరిగింది, ఇన్ పిట్, ప్రొడక్షన్, వేస్ట్, రికవరీ, ఎనర్జీ, రెడ్యూస్, ఇన్ పట్స్ అగైన్, మరియు సర్క్యులర్ ఎకనామిక్ అప్రోచ్ సిక్స్ స్టెప్స్, రెడ్యూస్, రీ యూస్, రీ సైకిల్, రిఫర్బిష్, రికవర్, అండ్ రిపేర్, పద్ధతులను రైతులు పాటించాలన్నారు, అందులో భాగంగా "గోబర్ధన్ పథకాన్ని" రూపకల్పన చేయడం జరిగిందన్నారు, తద్వారా వ్యవసాయ వ్యర్థాల నుంచి సంపద సృష్టి (సర్క్యులర్ ఎకనామి) పశువుల పేడ, పంట అవశేషాలు, ఆహార వ్యర్థాలను (సి బి జి) పద్ధతిలో సేంద్రియ ఇరువుగా మార్చడం, మరియు బయోగ్యాస్ ఉత్పత్తి, పంట అవశేషాలను బహిరంగ కాల్చడన్నీ నిలుపుదల చేసి పంట అవశేషాల నిర్వహణ (సి ఆర్ ఎం) ద్వారా ఇన్-సిటు మరియు ఎక్స్-సీటు నిర్వహణను ప్రోత్సహించడం, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏ ఐ ఎఫ్) ద్వారా పంటను నిల్వ చేసుకునేందుకు గిడ్డంగులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# సంపటాలమ్మకు మండలి వెంకట్రామ్ పూజలు

అన్న సమారాధన తో ముగిసిన ఆలయ వార్షిక మహోత్సవాలు.





**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** చల్లపల్లి గ్రామ దేవత శ్రీ సంపటాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ 27వ వార్షిక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి ఆలయ కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వెంకట్రామ్ అమ్మవారికి పూజలు జరిపించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు ఘనంగా సత్కరించి అమ్మవారి ఆశీస్సులు అందించారు. కమిటీ పెద్దలు ఆలయ మర్యాద ప్రకారం సత్కరించి అమ్మవారి ప్రసాదం అందచేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని వెంకట్రామ్ ప్రారంభించారు. కార్యక్రమంలో చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పాల్గొన్నారు.

**భారీ అన్నసమారాధన:** ఉత్సవాల సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధనకు వేలాది భక్తులు తరలివచ్చారు. ట్రాఫిక్ ఇబ్బంది రాకుండా చల్లపల్లి ఎస్ఐ డీ.దుర్గా ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలను, అన్న సమారాధన కార్యక్రమాన్ని అమ్మవారి ఆలయ కమిటీ పెద్దలు లంక బాలగంగాధర తిలక్ (కొండలు), యద్ల మధుసూదనరావు, వేముల శేషగిరిరావు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, రావులపల్లి వెంకటేశ్వరరావు, కొలుసు మోహనరావు, కొల్లిపర సాంబశివరావు, రాయపాటి రాధాకృష్ణ, విన్నకోట శంకర్, ప్రత్తిపాటి రత్నం తదితరులు పర్యవేక్షించారు.

# బీసీ సింహగర్జన సభకు తరలిరండి



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** బీసీ సింహ గర్జన సభకి తరలిరావాలని రావాలని బీసీవైజిల్లా కన్వీనర్ కోన నాగార్జున ఏపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కూచిపూడి వాసుదేవరావు పిలుపునిచ్చారు శుక్రవారం నాడు స్థానిక వాసుదేవరావు కార్యాలయంలో బీసీ గర్జన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కుల వృత్తులు దోపిడి చేసి,బీసీ ఎస్ సి ఎస్ టీ అణగారిన వర్గాలకు రక్షణ లేదన్నారు.కులదూషణ చేస్తున్నారు అందుకే బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేసారు.రాజధానిలో బీసీ బిడ్డల భవిష్యత్తు కోసం వెయ్యి ఎకరాల భూమి కావాలి బీసీ భవన్,హాస్టల్ కమ్యూనిటీ కార్యాలయంలకు భవన్ లు మన ఉనికి భద్రత యూనిటీ , ఇన్స్పిరేషన్ మోటివేషన్ కోసం బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు,విధులు పవర్ ఫుల్ గా ఉండాలి సమగ్రకుల జనగణన కావాలి. మన జన దామాషా ప్రకారం అన్నింటిలో వాటా కావాలి విద్య ఉద్యోగ వార్డు సభ్యుల నుండి పార్లమెంట్ సభ్యుల వరకు44 శాతం రిజర్వేషన్ కావాలి. రిజర్వేషన్ వచ్చిన తర్వాత ప్రతి 100పదవులలో 44మంది బీసీ ప్రతినిధులు వస్తారు.అర్థమైందా రామ చంద్ర యాదవ్ కార్యదక్షత అవగాహన తపన మన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పోరాట స్ఫూర్తి కలిగిన ధీరుడు రామచంద్ర యాదవ్ ఆదివారం బీసీ సింహ గర్జన సభకి రావాలన్నారు. మద్దతు ఇవ్వాలన్నారు.ఈ మహా యజ్ఞములో అందరికీ బాధ్యత ఉందన్నారు. వారసుల భవిష్యతు కోసం చరిత్రలో పేజీ ఉండాలి ఉంటుంది. ఈ సభ విజయవంతం చేయాలి అని సంకల్పంతో ప్రతి ఒక్కరూ చైతన్యంతో రాజ్యాధికారం కోసం సమైక్యంగా బీసీ సింహ గర్జన సభ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తట్టి అర్జున్ రావు బొల్లా ఫణి బాబు పాల్గొన్నారు

# బీసీ సెల్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసిన-ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు/ పెనమలూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** బహుజనవర్గాల ప్రాతినిధ్యంతో క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందిస్తూ కూటమి ప్రభుత్వాన్ని బలోపేతానికి కృషిచేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పోరంకి, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి బిసి సెల్ కమిటీ నియామకం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సహకారంతో నియమితులైన బిసి నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే ని కలిసి ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కు , బిసి సెల్ అధ్యక్షులుగా సంగేపూ రంగారావు ,ప్రధాన కార్యదర్శిగా వణుకూరు విక్రమ్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గం పరిధిలో బలహీన వర్గాల ప్రజలు ఎక్కువమంది ఆర్థికంగా బలహీన స్థాయిల్లో ఉన్నారనీ,బిసి సెల్ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ప్రతి ఒకరికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి అందించేలా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని, తద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు.

# హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభించిన డి ఎస్ పి చలసాని





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గత 30 సంవత్సరాల కాల గమనంలో పోలీస్ వ్యవస్థ కత్తి మీద సాములా ఉండేదని గన్నవరం డి ఎస్ పి చలసాని శ్రీనివాస్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లో దాతల సహకారంతో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ భవనాన్ని డి ఎస్ పి చలసాని శ్రీనివాస్ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హనుమాన్ జంక్షన్ మోటార్ ఫీల్డ్ కేంద్రంగా ఉండేదని అలాగే గుండాయిజం,రౌడిజం ఎక్కువగా ఉండేవని అన్నారు.ప్రస్తుతం హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలో క్రీమ్ రెట్ తగ్గిందని సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందిస్తున్నారని ప్రశంసించారు. సి సి కేమేర వ్యవస్థ కూడా పటిష్టంగా ఉందని అన్నారు. సర్కిల్ కార్యాలయం ముందున్న పార్క్ బాధ్యత కూడా మనమే వహించాలని అన్నారు.ఈ సందర్భంగా ఈ భవనం నిర్మాణానికి భాగస్వాములైన దాతలను డి ఎస్ పి చలసాని శ్రీనివాస్, సి ఐ ఎల్ రమేష్ సన్మానించారు.అలాగే సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి పంచాయితీ స్థలాన్ని కేటాయించిన సర్పంచ్ సరిపల్లి కమలాబాయ్ ని సన్మానించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను సి ఐ రమేష్, ఎస్ ఐ సురేష్ తదితరులు రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ జోగేశ్వరారావు, చలమలశెట్టి రమేష్ బాబు , కేతినీడి తేజో మూర్తి , పొట్లూరి ప్రసాద్, నెక్స్ జెన్ రాజేంద్ర,దయాల రాజేశ్వరరావు,అట్లూరి శ్రీనివాస్,మేడికొండ రామకృష్ణ, కోమరవల్లి కిరణ్ మూర్తి , మొవ్వ వేణుగోపాల్ ,చింతల వెంకట శివ అప్పారావు, గుండపనేని ఉమా ప్రసాద్ , పైడి సుధాకర్ ,గార్లపాటి రాజేశ్వరరావు, కాళీ, చక్రపాణి విజయ్ కుమార్, లయన్ తాడి రంగారావు , కళ్ళేపల్లి నారాయణరావు,మూల్పూరి దన కోటేశ్వరరావు, తాండవ కృష్ణ, బాజి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. అలాగే గన్నవరం సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చింతలవల్లి గ్రామ ప్రజలకు అద్భుతమైన డబుల్ ధమాకా చాన్స్

**ముసునూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ముసునూరు మండలం చింతలవల్లి గ్రామ ప్రజలకు అద్భుతమైన అవకాశం... గ్రామ ప్రజలకు శ్రీ భాను స్మైల్ డెంటల్ ఆసుపత్రి వారిచే ఉచిత దంత వైద్య శిబిరం ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 9:30కు నిర్వహించబడును. మెగా ఫ్రీ డెంటల్ క్యాంప్ నందు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించనున్నారు. అవసరమైన వారికి సబ్సిడీపై దంత శస్త్ర చికిత్సలు చేయబడును. వర్మా ఐ క్లినిక్ అండ్ ఆప్టికల్స్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడును. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ వర్మా ప్రజలకు ఉచిత నేత్ర పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయనున్నారు.



కంటి వైద్య శిబిరంలో 50% సబ్సిడీపై కళ్లజోళ్ళు అందించడం జరుగుతుంది. ఈ రెండు వైద్య శిబిరాలు మన చింతలవల్లి గ్రామంలోని డాక్టర్ రవిబాబు నిర్వహిస్తున్న చిన్ని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఆవరణములో ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడును. ఈ సదవకాశాన్ని మన చింతలవల్లి గ్రామ ప్రజలు మరియు సమీపములోని గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. ఇతర వివరాలకు డాక్టర్ రవిబాబు, చిన్ని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్ద సంప్రదించవచ్చును.

# మండలంలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు



**కంకిపాడు/పెనమలూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గుంటల్లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శాసనసభ్యులు బోడె ప్రసాద్ కృషి చేస్తున్నారని టిడిపి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు పట్టణంలో బస్టాండు నుంచి, గొడవర్రు వంతెన వరకు ఉన్న ప్రధాన రహదారి మరమ్మత్తు పనులను కృష్ణాజిల్లా టిడిపి అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి నాయకులు పులి శ్రీనివాసరావు, కొండా నాగేశ్వరరావు, జయ ప్రకాష్, నాగేశ్వరరావు, విక్రమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చకపోవడంతో ప్రధాన రహదారులు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఉదయం పూట బైకుపై వచ్చి పరిశీలించి వెంటనే మరమ్మత్తు పనులు చేయించాలని ఆదేశించడంతో ఉదయం పూట రద్దీగా ఉండటం వలన రాత్రి సమయంలో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా మరమ్మత్తు పనులు దగ్గర ఉండి చేయిస్తున్నామని పేర్కొన్నారు. మండలంలో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రణాళిక బద్ధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# సీబీఎస్ఈ గుర్తింపు పొందిన కంచికచర్ల ఏకత్వ పబ్లిక్ స్కూల్

-అభినందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో కంచికచర్ల లో గత సంవత్సరం స్థాపించబడిన మొదటి సంవత్సరం లోనే అనేక క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి కంచికచర్ల విద్యారంగ సౌరభ సుగంధాలను దిశ దిశలా వ్యాపింప చేసిన ఏకత్వ పబ్లిక్ స్కూల్ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో ఏకత్వ పబ్లిక్ స్కూల్ సిబిఎస్ఇ గుర్తింపు పొందినందుకు ఎమ్మెల్యే సౌమ్య స్కూల్ యాజమాన్యం వారిని అభినందించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ స్థాపించిన రెండవ సంవత్సరంలోనే నర్సరీ నుండి 12 వ తరగతి వరకు సి బి ఎస్ ఈ గుర్తింపు పొంది, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకున్న ఏకత్వ యాజమాన్యం అయిన అమరనేని రమేష్ బాబు,అమరనేని జ్యోతి, అమరనేని మనోజ్,అమరనేని సింధూర,అమరనేని కార్తీక్,అమరనేని శాంతిప్రత్యూషలను అభినందించారు.భవిష్యత్ లో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సౌమ్య ఆశీర్వదించారు.

# ఎ జి పి గా నియమితులైన న్యాయవాది గుర్రాల వెంకటరత్నం



**నందిగామ ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** నందిగామ సీనియర్ సివిల్ జడ్జి మరియు జూనియర్ డివిజన్స్ అడిషనల్ ప్రభుత్వ ప్లీడర్ గా ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సీనియర్ అడ్వకేట్ గుర్రాల వెంకటరత్నంను నియమితులయ్యారు. శుక్రవారం ప్రభుత్వ ప్లీడర్ గా నియమించినందుకు వెంకటరత్నం ప్రభుత్వం విప్ తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో శాలువాదు సద్గురించి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్లకు ఈ సందర్భంగా వెంకటరత్నం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ జగ్గయ్యపేట సీనియర్ జూనియర్ న్యాయవాదులు అదనపు ప్రభుత్వ న్యాయవాది నియమితులైన బొందలపాటి రామకృష్ణ,ఏ జి పి రామకృష్ణ, న్యాయవాదులు షేక్ కరిముల్లా, మన్యం నారాయణ, చాపల రామకృష్ణ. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోగంటి బాబు,ఉన్నం నరసిహరావు, దాసర ఏసుప్రభు,కోట వీరబాబు,ఏచూరి రాము,వీరాస్వామీ పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్.. ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!

**విజయవాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది.ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది.

# అనుమతులు నిల్... నిర్మాణాలు ఫుల్...

● చక్రం తిప్పుతున్న చైన్ మాన్
● ఫిర్యాదు చేస్తే నోటీసులు
● సీజ్ చేస్తున్నామని చెప్పే అధికారులు
● మరుసటి రోజే యథావిధిగా కొనసాగుతున్న పనులు
● దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం



మదినగూడ ప్రణాం హాస్పిటల్ ఎదురుగా పాత భవనం పై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం



హఫీజ్ పేట్,అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణం

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** నిబంధనలకు విరుద్ధంగా మియాపూర్ 48 సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 48 సర్కిల్‌లో హఫీజ్‌పేట్,రాజా రామ్ కాలనీ, మదినగూడ, దీప్తిశ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం దెబ్బతింటోంది. మదినగూడ, మియాపూర్, హఫీజ్‌పేట్,రాజా రామ్ కాలనీ డివిజన్లలో టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన చైన్ మెన్‌ల మాటే చట్టంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.వారి అండతో అక్రమ కట్టడాలు సక్రమంగా మారుతున్నాయని విమర్శిస్తున్నారు.నిర్మాణం పూర్తయ్యే వరకు రక్షణ కల్పిస్తున్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి.హఫీజ్‌పేట్ డివిజన్‌లో రాజా రామ్ కాలనీ,అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో,మదినగూడ డివిజన్‌లో ప్రణాం ఆసుపత్రి ఎదురుగా ఉన్న పాత భవనంపై అదనంగా మూడు అంతస్తులు నిర్మిస్తున్నట్లు సమాచారం. నోటీసులు జారీ చేశామని అధికారులు చెబుతున్నా,సీజ్ చేశామని ప్రకటించిన భవనాల వద్ద మరుసటి రోజే పనులు కొనసాగుతున్నాయి.ప్రధాన రహదారులపై కూడా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కఠిన చర్యలు కనిపించడంలేదు.ఒకటి లేదా రెండు అంతస్తులకు మాత్రమే అనుమతి తీసుకుని నాలుగు నుంచి ఆరు అంతస్తులు నిర్మిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రజాప్రతి నిధులు,వారి అనుచరగణం మద్దతుతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మియాపూర్ సర్కిల్‌లో చైన్ మెన్, కొందరు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయి ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పట్టణాభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో రియల్టర్లు,బిల్డర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని వారు హెచ్చరిస్తున్నారు.మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సాయి రంగ థియేటర్,రాజా రామ్ కాలనీలో ఆరు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ భవనం



# హెరిటేజ్ సంస్థ పై విష ప్రచారం దుర్మార్గం...

● హెరిటేజ్ సంస్థపై జగన్ కు అక్కాసు.... ● హెరిటేజ్ సంస్థను దెబ్బతీస్తే కుట్ర సిగ్గుచేటు.....
● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు...



**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** హెరిటేజ్ సంస్థ 35 ఏళ్లుగా ఎటువంటి మచ్చ లేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థ పై జగన్ తన అక్కాసును వెళ్లాగకుతున్నాడని. హెరిటేజ్ పై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలతో హెరిటేజ్ ప్రతిష్టలు దెబ్బ తీసే వైసిపి కుట్ర చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెరిటేజ్ పై తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటు అన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రమీయం బ్రాండ్ గా హెరిటేజ్ సంస్థ గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. హెరిటేజ్ సంస్థ పై వైసిపి పేటియం బ్యాచ్ నిరాతర ఆరోపణలు విష ప్రచారం చేయటం దుర్మార్గమని ఆయన విమర్శించారు. హెరిటేజ్ ఎప్పుడు ట్యాంకర్లు తో నెయ్యిని సప్లై చేయలేదని కేవలం కస్టమర్ మార్కెటింగ్ మాత్రమే చేస్తుందని ఆయన తెలిపారు. హెరిటేజ్ పై మండలిలో చర్చ జరగనివ్వడం లేదని. 2026, ఫిబ్రవరి 10 వరకు ఇందాపూర్ డెయిరీని హెరిటేజ్ కు మ్యానిఫ్యాక్చరింగ్ సంస్థగా చూపించారని. నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటరైందని ల్యాబ్ రిపోర్టులు నెగిటివ్ గా రావడంతో 2016లో ఇందాపూర్ డెయిరీ డిస్ క్వాలిఫై అయిందని అంటే దాని అర్థం కల్తీ జరిగిందనేగా డిస్ క్వాలిఫై అయిన 3 నెలల్లోనే 2016 ఏప్రిల్ 26న ఇందాపూర్ కు మళ్లీ అర్హత కల్పించారని ఆయన విమర్శించారు 2018, నవంబర్ 27న ఇందాపూర్ కు టెండర్ దక్కిందని కేజీ నెయ్యి రూ.321కే ఆర్డర్ వేశారని ఆయన విమర్శించారు. ఇందాపూర్ కు మళ్లీ 2025 డిసెంబర్ 16న టెండర్ ఖరారైందని గతంలో కేజీ నెయ్యి రూ.320కి అమ్మిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు కేజీ నెయ్యి రూ.650కి అమ్ముతుందని, కేంద్ర ఆధీనంలోని ల్యాబ్ రిపోర్టులతో నెయ్యి ట్యాంకర్లు టీటీడీకి రావాలి. ఇది మొదటి నుంచి టీటీడీకి ఉన్న సంప్రదాయం భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ 2018 జూన్ 26న భోలేబాబాకు టెక్నికల్ క్వాలిఫికేషన్ ఇస్తూ బాబు హయాంలో టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని ఆయన తెలిపారు స్వయంగా భోలేబాబా ప్లాంట్ ను పరిశీలించినట్లు టెక్నికల్ క్వాలిఫైడ్ గా నిర్ధారించినట్లు టీటీడీ తీర్మానంచేసిందని ఆయన తెలిపారు కల్తీ నెయ్యిని లడ్డు ప్రసాదంలో వాడారని సిబిఐ సీట్ చెప్పిందని. అబద్ధాలు మోసాలతో దేవుడితో జగన్ చలగాటం ఆగుతున్నాడని ఆయన విమర్శించారు.

# న్యూ ఢిల్లీ గణతంత్ర వేడుకలలో తమ క్యాడెట్, విద్యార్థి పాల్గొనడం గర్వకారణం - పోలిశెట్టి శ్యామ్ సుందర్



**గుంటూరు, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక బిజెపి ఎస్ కళాశాల నందు వేల్పుల రవి బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న క్యాడెట్ గత నెల జనవరి 26వ తేదీన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రధానమంత్రి పేర్లలో పాల్గొన్నారని తమ కళాశాల విద్యార్థి పాల్గొనడం ఇంతటి ఘనత సాధించడం తమ కళాశాలల కు గర్వకారణమని కళాశాల పాలకమండలి అధ్యక్షులు పోలిశెట్టి శ్యామ్ సుందర్ తెలియజేశారు. అలానే కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ కె.వి బ్రహ్మం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని మంచి అభివృద్ధి సాధించాలని, క్రమశిక్షణ, దేశభక్తి, దేహదారుఢ్యశీ వంటి కార్యక్రమాలు అలవడుతాయని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి కళాశాల యాజమాన్యం చాలా ప్రోత్సాహం అందిస్తుందని మేజర్ పి కుమార్ రాజా తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత, అధ్యాపక అధ్యాపకేతర బృందం క్యాడేట్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఈనెల 25వ తేదీన మాదిగల మహా ప్రదర్శనకు తరలి రండి



**అమలాపురం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో మాల మాదిగల పై జరుగుతున్న హత్యలు హత్యకాండకు నిరసనగా ఈనెల 25వ తేదీన కడపలో ఎంఆర్ పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల మహా ప్రదర్శనకు లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల్లో మాదిగ బిడ్డలను దారుణంగా హతమారుస్తున్న రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని కనీసం వారిని అరెస్టు చేసి శిక్షించడం లేదని ఆవేదనతో కృష్ణ మాదిగ ఈ మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ నెల 25వ తేదీన కోనసీమలో కృష్ణ మాదిగ పర్యటించి అమలాపురం బాలయోగి స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించాల్సి ఉందని కడప కర్నూలు జిల్లాల్లో తమ జాతి బిడ్డలపై జరిగిన ఘమనకాండకు నిరసనగా ఉద్యమించేందుకు కృష్ణ మాదిగ నిర్ణయం తీసుకున్నందున అమలాపురం పర్యటన తాత్కాలికంగా వాయి దా పడిందని త్వరలోనే అమలాపురం సభ జరుగుతుందని తెలిపారు .ఇటీవల కృష్ణ మాదిగను ఉద్దేశించి తమ సోదరులు కొంతమంది అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారు ఆయన హితవు పలికారు.కృష్ణ మాదిగ అంబేద్కర్ను కించపరుస్తూ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. అన్ని గ్రామాల్లోనూ జగ్జీవన్ రామ్ తో పాటు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారని చిన్న సుబ్బారావు స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల్లో మాల మాదిగలపై జరుగుతున్న దాడులను ఉమ్మడిగా ఎదుర్కొంటామని ఆయన చెప్పారు. తమ సోదరులతో తమ విభేదాలు లేవన్నారు. సమావేశంలో అకుమర్తి ఆశీర్వాదం, డాన్ సూరి మాదిగ, గంపల సత్య ప్రసాద్, చెట్ల రామారావు, నేదునూరి నతానియోలు, యార్లగడ్డ సత్తిబాబు, సవరపు భైరవ మూర్తి ,కొమ్మర వీర రాఘవులు, అకుమర్తి మోహన్ ,అకుమర్తి రమేష్ ,మందా రామకృష్ణ, గంపల విజయ ,చుట్టుగుళ్ల సత్తిబాబు, మల్లవరపు వెంకన్న, కాపా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైలు తగలబెడితేనే ఆదరణా...?

● శాంతియుతంగా ఉద్యమిస్తున్న మమ్మల్ని పట్టించుకోరా
● ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ బండారు ఆనందప్రసాద్



**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రైలు తగలబెట్టిన సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఐదు వేల కోట్లు కేటాయించి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారని పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ చేనేత రాష్ట్ర నాయకుడు బండారు ఆనంద్ ప్రసాద్ ఆవేదనగా అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న చేనేత సామాజిక వర్గాన్ని ఎందుకు గుర్తించరు....? అని ఆయన ప్రశ్నించారు. ఈనెల 22వ తేదీన మంగళగిరిలో జరగదున్నా చేనేత గర్జన కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం నాడు స్థానిక ది నార్త్ గాంధీ వీవర్స్ సొసైటీలో చేనేత నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద ప్రసాద్ మాట్లాడారు వార్షిక బడ్జెట్ కేటాయింపులో కూడా చేనేతకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. చేనేత డిమాండ్ల సాధనకై ఈ మహా ప్రదర్శన జరుగుతుందన్నారు. చేనేత కార్మిక సంఘాల సహకార సంఘాల వస్త్ర ఉత్పత్తిదారుల వస్త్ర విక్రయదారుల సంఘాల ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే ఈ గర్జన అని తెలిపారు.పిచ్చుక కోటేశ్వరరావు కట్టా హేమ సుందర్రావు యర్రా టారజన్ పేరిశెట్టి మధు గోరు రాజు తదితరులు మాట్లాడుతూ మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గాలి గోపురంనుంచి ఆదివారం ఉదయం 10 గంటలకు నేతన్న సర్కిల్ వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఏపీ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో 16 భాగస్వామ్య సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నయని తెలిపారు. ఈ సందర్భంగా జన సమీకరణ గురించి నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా చలో మంగళగిరి చేనేత గర్జన పోస్టర్ ను నాయకులు ఆవిష్కరించారు

# సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర అభినందనీయం..

–రౌతులపూడి, అన్నవరం పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర అభినందనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గం లోని రౌతులపూడి మండలంతోపాటు శంఖవరం మండలం అన్నవరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో శుక్రవారం మండల కేంద్రమైన కిర్లంపూడి మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా, పరిష్కార మార్గాన్ని వెతకడం పాత్రికేయ వృత్తికే చెల్లిందన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఇంతవరకు వ్యక్తిగతంగా కలవ లేకపోవడంవల్ల పాత్రికేయ మిత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోఆర్డినేటర్ గా నేను నియోజకవర్గం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా, మంచి సలహాలు,సూచనలు అందించాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్,జెడ్.పి.టి.సి గొల్లు చినదివాణం వైసిపి నాయకులు ఎస్.కుమార్ రాజా,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కోత

**కృత్తివెన్ను,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** లక్ష్మీపురం సబ్ స్టేషన్ లో ఆర్ డి డి ఎస్ బ్రేకర్ ఎరెక్షన్ వర్క్ లో భాగంగా శనివారం ఈ క్రింది సమయంలో సరఫరా నిలిపివేయబడును. సమయం ఉదయం 09:00 టు 12.00వరకు 11కెవి చందాల మరియు 11కేవీ యూ జి తిప్ప ఫీడర్స్ కు అంతరాయం కలుగునట్లు మధ్యాహ్నం 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు 11కేవీ లక్ష్మీపురం మరియు 11కెవి చిన గొల్లపాలెం ఫీడర్స్ కు అంతరాయం కలుగును. కావున వినియోగదారులు మరియు ఆక్వా రైతులు సహకరించగలరని జి గోవింద రావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ఒక ప్రకటన లో తెలిపారు

# కార్మికనగర్‌తో పాటు పలు వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కర్మికనగర్, సాయినగర్, చెంచుపేట వార్డులో విస్తృతంగా పర్యటించిన మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. శుక్రవారం కర్మికనగర్, సాయినగర్, చెంచుపేట ప్రాంతాలలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థను సమీక్షించి, ఎక్కడైనా లీకేజీలు ఉన్నట్లయితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుర్తించి సరిదిద్దాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నీటి వృథా నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్మిక నగర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ, ప్రధాన వంతెన కాలువకు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. సాయినగర్‌లో ప్రధాన రోడ్డుకు అంచనాలు తయారు చేయాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల భద్రత దృష్ట్యా పనులను వేగవంతంగా చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇంటిపన్ను వసూళ్లను పరిశీలించిన డీఎల్పీవో సంపత్‌కుమారి....



**గుడ్లవల్లేరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి పరిధిలో వేగవంతంగా నిర్వహిస్తున్న ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమాన్ని శుక్రవారం గుడివాడ డివిజనల్ పంచాయితి అధికారి జి.సంపత్‌కుమారి పరిశీలించారు. గుడ్లవల్లేరు మండలంలోని 22గ్రామ పంచాయితీల్లో 10గ్రామ పంచాయితీల్లో నూరు శాతం ఇంటిపన్ను వసూళ్లను పూర్తి చేసిన గ్రామ కార్యదర్శులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బంది ఉన్నారు.

# భక్తిభావం చాటుకున్న నూజివీడు రైతులు.. ప్రముఖ ఆలయాల నిత్యాన్నదానానికి కూరగాయల వితరణ





**నూజివీడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** భక్తి మార్గంలో నూజివీడు ప్రాంత రైతులు, భక్తులు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. తమ పొలాల్లో పండిన పంటను దైవ కార్యానికి వినియోగించాలనే సంకల్పంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కూరగాయలను విరాళంగా అందజేస్తున్నారు. ఏలూరు జిల్లా నూజివీడు పరిసర ప్రాంతాల నుండి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, వాడపల్లి వేంకటేశ్వర స్వామి సన్నిధి, ద్వారక తిరుమల (చిన్న తిరుపతి) దేవస్థానాలకు ఈ కూరగాయల పంపిణీ జరిగింది. గత ఎనిమిది నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తుండటం విశేషం. వివరాల్లోకి వెళ్తే.... ఈ నెల వితరణలో భాగంగా మొత్తం 16 టన్నుల నాణ్యమైన కూరగాయ లను భక్తులు తరలిం చారు. ఇందులో: విజయవాడ కనకదుర్గ మ్మ ఆలయానికి 8 టన్నులు, వాడపల్లి స్వామివారి సన్నిధికి 4 టన్నులు, ద్వారక తిరుమల క్షేత్రానికి 4 టన్నులు కూరగాయలను అందజేశారు.

**రైతులు మరియు భక్తుల స్పందన:** ఈ సందర్భంగా స్థానిక భక్తులు మాట్లాడుతూ.. "నిరుపేదలకు, భక్తులకు అందే నిత్యాన్నదానంలో మా ప్రాంత రైతులు పండించిన పంట భాగస్వామ్యం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. స్వామివారి సేవలో ఈ వితరణ చేయడం మాకు ఎంతో తృప్తినిస్తోంది" అని తెలిపారు. ప్రతి నెలా ఇదే రీతిన వివిధ రకాల కూరగాయలను ఆయా క్షేత్రాలకు పంపిణీ చేస్తామని వారు వెల్లడించారు. రైతుల ఈ ఉదారతను, భక్తి తత్పరతను పలువురు అభినందిస్తున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188